కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 18 జనవరి 2026 | 16 పేజీలు




2లో

## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ..



- ఖరారైన మున్సిపల్ రిజర్వేషన్లు
- ప్రధాన పార్టీలలో మొదలైన అలజడి
- ప్రధాన పార్టీలలో మూడు నుండి నలుగురు అభ్యర్థులు పోటీ
- గెలుపు గుర్రాలకై అన్వేషణ





# మున్సిపల్ పోరుకు సిద్ధం

# సందడి షురూ

2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న మున్సిపల్ ఎన్నికలు రిజర్వేషన్లు ఖరారు కావడంతో పోటీ చేసే అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఐదు సంవత్సరాలు కాలం గడిచిపోయి 2026 జనవరికి 26 కు సంవత్సరం కాలం గడిచిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధం కావడంతోపాటు రిజర్వేషన్లు ఖరారు అయిన సంగతి తెలిసింది. ఈనెల 23న లేదా ఫిబ్రవరి 3న రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల షెడ్యూలు విడుదల చేయనుంది.కాకా జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. అందులో జగిత్యాల మెట్పల్లి కోరుట్ల రాయికల్ ధర్మపురి ఉన్నాయి.



# 'హస్త'వ్యస్తం

### రామగుండం పీఠంపై హస్తంలో అంతర్మథనం

- అదను చూసి దెబ్బకొట్టాలని గులాబీ స్కెచ్!
- పారిశ్రామిక నగరంలో ముదురుతున్న టికెట్ల వేడి
- ప్రతి డివిజన్‌లోనూ పోటాపోటీ
- అధికార పార్టీకి ఆశావహుల సెగ.. అసమ్మతిపై కన్నేసిన ప్రతిపక్షం

2లో

గోదావరిఖని ,ప్రభాతవార్త: రామగుండం నగరపాలక సంస్థ ఎన్నికల సమరం ముంచుకొస్తున్న వేళ, పారిశ్రామిక నగరం రాజకీయ రణక్షేత్రాన్ని తలపిస్తోంది. మేయర్ పదవిని ఖీఎస్సీ జనరల్‌ఖికు కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో సమీకరణాలు వేగంగా మారిపోయాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్నామన్న ధీమాతో కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కోసం పోటీ అమాంతం పెరిగిపోయింది. ఇది కాస్తా ఇప్పుడు కుమ్ములాటలకు దారితీస్తుండటంతో అధిష్టానానికి కొత్త తలనొప్పులు మొదలయ్యాయి. మరోవైపు, అధికార పార్టీలోని ఈ అస్థిరతను తమకు అనుకూలంగా మార్చుకుని, మళ్లీ పీఠాన్ని దక్కించుకోవాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ వ్యూహాలకు పదును పెడుతోంది.

### 28 ఏళ్ల అరణ్య జీవితం ముగించి..

# ఇప్పుడు నా వాళ్లతోనే

- కంకణాల రాజిరెడ్డి మనసు విప్పిన క్షణాలు
- మావోయిస్టు నాయకుడి నుంచి సాధారణ మనిషిగా
- రాజిరెడ్డి జీవితంలో కొత్త అధ్యాయం
- అరణ్యం నుంచి అత్తమ్మ ఇంటి చేతి అన్నానికి..
- రాజిరెడ్డి తిరిగి వచ్చిన భావోద్వేగ క్షణాలు
- పీపుల్స్ వార్ నుంచి కుటుంబం వైపు..
- 28 ఏళ్ల తర్వాత రాజిరెడ్డి కొత్త మార్గం
- నాకోసం ఎదురుచూసిన వారు చాలా మంది ఉన్నారు
- కన్నీరు పెట్టించిన రాజిరెడీ

2లో



కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త : రెండు దశాబ్దాలపాటు అరణ్యాలలో జీవించి, మావోయిస్టు ఉద్యమంలో కీలక బాధ్యతలు నిర్వహించిన కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేశ్, ఇప్పుడు సాధారణ జీవితం గడపబోతున్నానని చెప్పిన మాటల్లో కనిపించిన భావోద్వేగం గ్రామాన్ని అలుముకుంది.

# రామగుండం పీఠంపై హస్తంలో అంతర్మథనం

## అదను చూసి దెబ్బకొట్టాలని గులాబీ స్కెచ్!

## పారిశ్రామిక నగరంలో ముదురుతున్న టికెట్ల వేడి

## ప్రతి డివిజన్‌లోనూ పోటాపోటీ

## అధికార పార్టీకి ఆశావహుల సెగ

## అసమ్మతిపై కన్నేసిన ప్రతిపక్షం

గోదావరిఖని ,ప్రభాతవార్త: రామగుండం నగరపాలక సంస్థ ఎన్నికల సమరం ముంచుకొస్తున్న వేళ, పారిశ్రామిక నగరం రాజకీయ రణక్షేత్రాన్ని తలపిస్తోంది. మేయర్ పదవిని బీసీ జనరల్‌కు కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో సమీకరణాలు వేగంగా మారిపోయాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్నామన్న ధీమాతో కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కోసం పోటీ అమాంతం పెరిగిపోయింది. ఇది కాస్తా ఇప్పుడు కుమ్ములాటలకు దారితీస్తుండటంతో అధిష్టానానికి కొత్త తలనొప్పులు మొదలయ్యాయి. మరోవైపు, అధికార పార్టీలోని ఈ అస్థిరతను తమకు అనుకూలంగా మార్చుకుని, మళ్లీ పీఠాన్ని దక్కించుకోవాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ వ్యూహాలకు పదును పెడుతోంది. ప్రతి డివిజన్‌లోనూ బీసీవాయిటీ రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో ఇప్పుడు టికెట్ల వేట తీవ్రమైంది. ప్రతి డివిజన్ నుండి సగటున 3 నుండి 5 గురు ఆశావహులు బరిలో నిలిచేందుకు సిద్ధమవ్వడం కాంగ్రెస్ పార్టీని కలవరపెడుతోంది. గత ఎన్నికల్లో స్వతంత్రులుగా గెలిచిన వారు, ఇతర పార్టీల నుండి వచ్చి చేరిన వారు, మొదటి నుండి పార్టీని నమ్ముకున్న పాత కాపులు.. ఇలా అందరూ తమకే టికెట్ కావాలని పట్టుబడుతున్నారు. పైరవీల పర్వం: స్థానిక ఎమ్మెల్యే మద్దతు ఉంటేనే టికెట్ దక్కుతుందన్న భావనతో, ఆశావహులంతా ఆయన నివాసం వద్ద పడిగాపులు కాస్తున్నారు. డివిజన్ స్థాయిలో గ్రూపు రాజకీయాలు ముదిరి పాకాన పడటంతో, ఎవరికి టికెట్ ఇచ్చినా మిగిలిన వారు సహకరిస్తారా? అన్నది సందేహంగా మారింది. అధికార పార్టీలో ఉన్న ప్రధాన సమస్య అసమ్మతి. ఒక్కో డివిజన్ నుండి ఐదుగురు పోటీలో ఉండటంతో, టికెట్ దక్కని నలుగురు అభ్యర్థులు రెబల్స్‌గా మారే ప్రమాదం పొంచి ఉంది. మేయర్ పీఠంపై ఆశలు పెట్టుకున్న ఎస్సీ వర్గ నేతలు కూడా తమ వర్గాల సమీకరణాలను తెరపైకి తెస్తున్నారు. ఈ అంతర్గత విభేదాలను పరిష్కరించడం స్థానిక నాయకత్వానికి పెను సవాలుగా మారింది. అభ్యర్థుల ఎంపికలో ఏమాత్రం తేడా వచ్చినా, అది నేరుగా మేయర్ అభ్యర్థి గెలుపుపై ప్రభావం చూపుతుందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అదను చూస్తున్న బీఆర్ఎస్ కాంగ్రెస్‌లో నెలకొన్న ఈ గందరగోళాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ సునిశితంగా గమనిస్తోంది. కాంగ్రెస్ పార్టీ టికెట్ నిరాకరించిన బలమైన అభ్యర్థులను తమ పార్టీలోకి ఆహ్వానించి, వారికి బీఫారాలు ఇచ్చి గెలిపించుకోవాలని గులాబీ దళం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. గత పదేళ్లలో తాము చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూనే, ప్రస్తుత ప్రభుత్వం పారిశ్రామిక సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. పైకి నిశ్శబ్దంగా కనిపిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అసమ్మతి నేతలతో బీఆర్ఎస్ ముఖ్య నేతలు టచ్‌లో ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా విడుదలైన వెంటనే తమ ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపే అవకాశం ఉంది. ఉత్కంఠగా కార్మిక ఓటర్ల తీర్పు సింగరేణి, ఎన్టీపీసీ వంటి భారీ పరిశ్రమలు ఉన్న ఈ ప్రాంతంలో కార్మిక ఓట్లే అభ్యర్థుల తలరాతను మారుస్తాయి. అధికార పార్టీలోని వర్గ పోరు కార్మిక వర్గాల్లో నెగిటివ్ టాక్ తెస్తుండటం పార్టీకి ఆందోళన కలిగించే అంశం. టికెట్ల కుమ్ములాటలను అదుపు చేసి, అందరినీ ఏకతాటిపైకి తీసుకురావడంలో కాంగ్రెస్ సఫలమవుతుందా? లేక ప్రతిపక్షం వేసిన ఎత్తుగడలకు చిక్కి మేయర్ పీఠాన్ని కోల్పోతుందా? అన్నది వేచి చూడాలి. రామగుండం కార్పొరేషన్ ఎన్నికలు కేవలం ఒక నగరానికి సంబంధించినవి మాత్రమే కాదు, ఇది ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా మారబోతున్నాయి.

# మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ..

## దండకారణ్య కీలక కమాండర్ పాపారావు

## ఎన్‌కౌంటర్‌లో మృతి.. రెండు ఎకె 47లు లభ్యం,

## సంఘటన స్థలంలో మరో నక్సలైట్ మృతదేహం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ఛత్తీసగఢ్ రాష్ట్రంలోని బీజాపూర్‌లో మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టు దండకారణ్య ఆరితేరిన కమాండర్ ఆ పార్టీ కీలకనేత సున్నం చంద్రయ్య, అలియాస్ పాపారావు, అలియాస్ మంగు (60) శనివారం బీజాపూర్ జిల్లా దండకారణ్య అటవీ ప్రాంతంలో పోలీసులు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా, మావోయిస్టులు తారాస పడడంతో ఇరువ ర్గాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో కమాండర్ పాపారావు, ఆయనతో ఉన్న మరో నక్సలైట్ ఇద్దరు మృతి చెందినట్లు బీజాపూర్ ఎస్పి డాక్టర్ జితేందర్ యాదవ్ విలేకరులకు వివరించారు. సంఘన స్థలంలో రెండు ఎకె 47 ఆయుదాలు, రెండు కిట్ బ్యాగులు లభించినట్లు ఎస్పి వెలలడించారు. బీజాపూర్ దండకారణ్య అటవి ప్రాంతంలో కేంద్ర, రాష్ట్ర భద్రత బలగాలు గత నాలుగు రోజులుగా నక్సలైట్లు సంచరిస్తున్నారన్న పక్కా సమాచారంతో కుంబింగ్ నిర్వహిస్తుండగా ఈ సంఘటన జరిగినట్లు పోలీసులు వెల్లడి చారు. తప్పించుకున్న మావోయిస్టుల కోసం దండకారణ్యంలో పోలీసులు జల్లెడ పడుతున్నారని పోలీసు అధికారులు వెల్లడించారు. మావోయిస్టు నేత హెడ్మా ఎన్‌కౌంటర్ సమయంలోనే పాపరావు పలుమార్లు తప్పించుకు పోయాడని, దండకారణ్యంలో ఆయనకు రహదారుల్లో మంచి పట్టు ఉందని ఆ కోణంలోనే తప్పించుకున్నాడని పోలీసులు వెల్లడించారు. పాపారావు చత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మాజిల్లా నిమ్మలగూడెం, ఇటు తెలంగాణ రాష్ట్ర సరిహద్దు చెర్ల, దుమ్ముగూడెం, సరిహద్దు శివారు గ్రామానికి చెందిన పాపారావు పార్టీలో గత 30 సంవత్సరాలుగు పనిచేస్తూచ్చాడు. దళసభ్యుడిగా మొదలుకుని, డికెఎస్ జెడ్‌సిఎం (దండకారణ్యం స్పెషల్ జోన్ కమిటీ) సభ్యుడిగా కొనసాగుతూ, ప్రస్తుతం పశ్చిమ బస్తర్ డివిజన్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడని పోలీసులు వెల్లడించారు. పాపారావుపై అక్కడ ప్రభుత్వం కోటి రూపాయల రివార్డు ఆయనపై ప్రకటించిందని అధికారులు తెలిపారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బస్తర్ దండకారణ్యంలో కేంద్ర కమిటీ నాయకులతో సంచరించే వారితో కార్యకలాపాలు నిర్వహించేవాడు పాపారావు అని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు ఎన్‌కౌంటర్‌లో మరణించినప్పటికి చత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో కొంతమంది ముఖ్య అనుచరులతో కార్యకలా పాలు కొనసాగిస్తున్నాడని పోలీసు వర్గాలు వెల్లడించారు. ఏదిఏమైనప్పటికి అనేక మార్గాల్లో కర్రగుట్టల నుండి పోలీసుల కళ్లుగప్పి తప్పించుకున్న పాపారావు, ఈసారి పోలీసు కాల్పుల్లో మృతిచెందడం మావోయిస్టు పార్టీ పెద్ద ఎదురుదెబ్బఅని ఆ ప్రాంత ఆదివాసీ ప్రజలు వాపోతున్నారు. శనివారం సాయంత్రం వరకు ఇంక దండకారణ్యంలో పోలీసులు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# శివరాత్రి జాతరలోగా విటిఎడిఎ పనులు పూర్తి చేయాలి

## - ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

## - అభివృద్ధి పనులను పరిశీలించిన ఇన్‌ఛార్జి కలెక్టర్

వేములవాడ, ప్రభాతవార్త: శివరాత్రి జాతరలోగా విటిఎడిఎ పనులను పూర్తి చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. విటిఎడిఎ ఆధ్వర్యంలో వేములవాడలో చేపట్టిన పనులను శనివారం ఇన్‌ఛార్జి కలెక్టర్ పరిశీలించారు. ముందుగా వేములవాడలోని కోరుట్ల బస్టాండ్ నుంచి చెక్కపల్లి చౌరస్తా మార్గంలో విటిఎడిఎ నిధులతో ఆర్‌అండ్‌బి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులపై ఇన్‌ఛార్జి కలెక్టర్ ఇప్పటికే ఆర్‌అండ్‌బి శాఖ అధికారులతో సమావేశం నిర్వహించగా, ఇన్‌ఛార్జి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంతోపాటు మురుగు కాలువల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం పనులు శివరాత్రి జాతరలోగా పూర్తి చేయాలని సూచించారు. నాణ్యతను పాటిస్తూ యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వేములవాడ మూలవాగు బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతుండగా కలెక్టర్ కాలినడక నవెళ్లి తనిఖీ చేశారు. పనుల్లో వేగం పెంచాలని సూచించారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువును ఆహ్లాదకరంగా మార్చేలా చేపడుతున్న పనులను పర్యవేక్షించారు. చెరువు ప్రవేశ ద్వారం నుంచి మొదలు, చివరి వరకు ఏర్పాటు చేసిన విగ్రహాలు, విద్యుత్ దీపాలు, మొక్కలు, ఫౌంటెన్ అన్నింటిని కాలినడక తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. చెరువును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాబాయ్, పబ్లిక్ హెల్త్ డిఈ వరుణ్, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, టిపిఓ అన్సార్, ఆర్‌అండ్‌బి ఈఈ నరసింహారి, డిఈ శాంతయ్య, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు తదితరులున్నారు.

# మున్సిపల్ పోరుకు సిద్ధం

## ఖరారైన మున్సిపల్ రిజర్వేషన్లు

## ప్రధాన పార్టీలలో మొదలైన అలజడి

## ప్రధాన పార్టీలలో మూడు నుండి నలుగురు అభ్యర్థులు పోటీ

## గెలుపు గుర్రాలకై అన్వేషణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న మున్సిపల్ ఎన్నికలు రిజర్వేషన్లు ఖరారు కావడంతో పోటీ చేసే అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఐదు సంవత్సరాలు కాలం గడిచిపోయి 2026 జనవరికి 26 కు సంవత్సరం కాలం గడిచిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధం కావడంతోపాటు రిజర్వేషన్లు ఖరారు అయిన సంగతి తెలిసిందే. ఈనెల 23న లేదా ఫిబ్రవరి 3న రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల షెడ్యూలు విడుదల చేయనుంది.కాకా జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. అందులో జగిత్యాల మెట్పల్లి కోరుట్ల రాయికల్ ధర్మపురి ఉన్నాయి. ఐదు మున్సిపాలిటీలు కలిపి 136 వార్డులు ఉన్నాయి. అందులో జగిత్యాల మున్సిపాలిటీలో 50 వార్డులు కోరుట్ల మున్సిపాలిటీలో 35 వార్డులు మెట్పల్లి మున్సిపాలిటీలో 26 వార్డులు ధర్మపురి మున్సిపాలిటీలో 15 వార్డులు రాయికల్ మున్సిపాలిటీలో 12 వార్డులు ఉన్నాయి. కాగా ప్రభుత్వం ఆయా మున్సిపాలిటీ కు చైర్మన్ల రిజర్వేషన్లు కాగా జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకు కేటాయించారు అలాగే కోరుట్ల మున్సిపల్ చైర్మన్ గా ఓసీ మహిళ మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ గా ఓసి రాయికల్ మున్సిపల్ చైర్మన్ గా ఓసి ధర్మపురి మున్సిపల్ చైర్మన్ గా ఓసి మహిళకు రిజర్వేదనలు కేటాయించారు మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ ఖరారు కావడంతో ప్రధాన పార్టీలలో అలజడి మొదలైంది. కాంగ్రెస్ బిజెపి ప్రధాన పార్టీలలో గెలుపు గుర్రాలపై వార్డుల వారీగా కమిటీలు వేసి గెలుపు గుర్రాలను అన్వేషిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ నుండి కౌన్సిలర్గా పోటీ చేయడానికి కొన్ని వార్డులలో అభ్యర్థులే లేకపోవడం గమనార్హం. కౌన్సిలర్లుగా పోటీ చేసే అభ్యర్థులు వార్డుల వారీగా సమీకరణలు చేపట్టడంతోపాటు ఓటర్లను మంచిగా చేసుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకాకుండా మొదట టికెట్టుకై ప్రధాని పార్టీల నాయకుల వద్దకు వెళ్లి వేరసారాలు చేస్తున్నట్లు సమాచారం. రిజర్వేషన్ల ఖరారు కావడంతో మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్లుగా పోటీ చేసే అభ్యర్థులు వారికి సంబంధించిన వార్డులలో ఎంత మంది మన వాళ్ళు ఉన్నారు ఎంత మంది బంధువులు ఉన్నారు . అన్వేషాలు చేస్తున్నారు. ఇది ఏమైనా మున్సిపల్ రిజర్వేషన్లు ఖరార్ కావడంతో పోటీ చేస్తే కౌన్సిల్ అభ్యర్థులు టికెట్ల కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.



## 28 ఏళ్ల అరణ్య జీవితం ముగించి..

# ఇప్పుడు నా వాళ్లతోనే

- కంకణాల రాజిరెడ్డి మనసు విప్పిన క్షణాలు
- మావోయిస్టు నాయకుడి నుంచి సాధారణ మనిషిగా
- రాజిరెడ్డి జీవితంలో కొత్త అధ్యాయం
- అరణ్యం నుంచి అత్తమ్మ ఇంటి చేతి అన్నానికి..
- రాజిరెడ్డి తిరిగి వచ్చిన భావోద్వేగ క్షణాలు
- పీపుల్స్ వార్ నుంచి కుటుంబం వైపు..
- 28 ఏళ్ల తర్వాత రాజిరెడ్డి కొత్త మార్గం
- నాకోసం ఎదురుచూసిన వారు చాలా మంది ఉన్నారు
- కన్నీరు పెట్టించిన రాజిరెడ్డి



కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త : రెండు దశాబ్దాలపాటు అరణ్యాలలో జీవించి, మావోయిస్టు ఉద్యమంలో కీలక బాధ్యతలు నిర్వహించిన కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్, ఇప్పుడు సాధారణ జీవితం గడపబోతున్నానని చెప్పిన మాటల్లో కనిపించిన భావోద్వేగం గ్రామాన్ని అలుముకుంది. 1997లో ఉద్యమ భావాలకు ఆకర్షితుడై పార్టీలో చేరిన రాజిరెడ్డి, 28 ఏళ్లపాటు పెద్దపల్లి, మంథని, మహదేవపూర్, ఏటూరు నాగారం వంటి మావోయిస్టు ప్రాధాన్యత ఉన్న ప్రాంతాల్లో నడిచిన అనుభవాలను పోలీసులు స్వగ్రామానికి తీసుకువచ్చిన తర్వాత గుర్తుచేసుకున్నారు.రాజిరెడ్డితో పాటు ఉన్న ఆయన భార్య అండలూరి ఈశ్వరి కూడా పార్టీలోనే పరిచయం ఏర్పడి పెళ్లి చేసుకున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడిగా (జేఎండబ్ల్యూపీ) పనిచేస్తున్న సమయంలో అనారోగ్యం కారణంగా చట్టబద్ధ జీవనంలోకి అడుగుపెట్టాలని నిర్ణయించుకున్నారు. "ఇన్ని ఏళ్ల తర్వాత మా అమ్మ వీరమ్మ చేతిని పట్టుకున్న క్షణం.. చెప్పలేనిది," అని ఆయన కళ్లలో నీళ్లు మెరిపించాయి.తన రాక కోసం ఎంతో కాలం ఎదురుచూసిన కుటుంబ సభ్యులను, చిన్ననాటి స్నేహితులను చూసుకొని రాజిరెడ్డి కన్నీళ్లు పెట్టుకున్నారు. "అరణ్యంలో జీవించడం అలవాటే అయినా.. మన వాళ్ల కోసం మనసు ఒక్కసారి తడి అయింది," అని ఆయన చెప్పిన మాటలు అక్కడున్నవారిని కదిలించాయి.తమ గ్రామం కిష్టంపేటలో అడుగుపెట్టిన రాజిరెడ్డిని చూసేందుకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు, మావోయిస్టు సానుభూతిపరులు కూడా అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఇప్పటి నుంచి కుటుంబంతోనే సాదాసీదా జీవితం గడుపుతానని తెలిపారు.కుటుంబం, ఊరు, బాల్యస్నేహాలు.. ఈ మూడు మళ్లీ కలవడంతో ఆయన జీవితంలో నూతన అధ్యాయం ప్రారంభమైంది.

# ‘28 ఏళ్ల అరణ్య జీవితం ముగించి.. ఇప్పుడు నా వాళ్లతోనే’

– కంకణాల రాజిరెడ్డి మనసు విప్పిన క్షణాలు
మావోయిస్టు నాయకుడి నుంచి సాధారణ మనిషిగా
– రాజిరెడ్డి జీవితంలో కొత్త అధ్యాయం
అరణ్యం నుంచి అత్తమ్మ ఇంటి చేతి అన్నానికి..
పీపుల్స్ వార్ నుంచి కుటుంబం వైపు..
28 ఏళ్ల తర్వాత రాజిరెడ్డి కొత్త మార్గం

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



రెండు దశాబ్దాలపాటు అరణ్యాలలో జీవించి, మావోయిస్టు ఉద్యమంలో కీలక బాధ్యతలు నిర్వహించిన కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేశ్, ఇప్పుడు సాధారణ జీవితం గడపబోతున్నానని చెప్పిన మాటల్లో కనిపించిన భావోద్వేగం గ్రామాన్ని అలుముకుంది. 1997లో ఉద్యమ భావాలకు ఆకర్షితుడై పార్టీలో చేరిన రాజిరెడ్డి, 28 ఏళ్లపాటు పెద్దపల్లి, మంథని, మహాదేవపూర్, ఏటూరు నాగారం వంటి మావోయిస్టు ప్రాధాన్యత ఉన్న ప్రాంతాల్లో నడిచిన అనుభవాలను పోలీసులు స్వగ్రామానికి తీసుకువచ్చిన తర్వాత గుర్తుచేసుకున్నారు. రాజిరెడ్డితో పాటు ఉన్న ఆయన భార్య అండలూరి ఈశ్వరి కూడా పార్టీలోనే పరిచయం ఏర్పడి పెళ్లి చేసుకున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడిగా (జేఎండబ్ల్యుపీ) పనిచేస్తున్న సమయంలో అనారోగ్యం కారణంగా చట్టబద్ధ జీవనంలోకి అడుగుపెట్టాలని నిర్ణయించుకున్నారు. “ఇన్ని ఏళ్ల తర్వాత మా అమ్మ వీరమ్మ చేతిని పట్టుకున్న క్షణం.. చెప్పలేనిది,“ అని ఆయన కళ్లలో నీళ్లు మెరిపించాయి. తన రాక కోసం ఎంతోకాలం ఎదురుచూసిన కుటుంబ సభ్యులను, చిన్ననాటి స్నేహితులను చూసుకొని రాజిరెడ్డి కన్నీళ్లు పెట్టుకున్నారు. “అరణ్యంలో జీవించడం అలవాటే అయినా.. మన వాళ్ల కోసం మనసు ఒక్కసారి తడి అయింది,“ అని ఆయన చెప్పిన మాటలు అక్కడున్నవారిని కదిలించాయి. తమ గ్రామం కిష్టంపేటలో అడుగుపెట్టిన రాజిరెడ్డిని చూసేందుకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు, మావోయిస్టు సానుభూతిపరులు కూడా అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఇప్పటి నుంచి కుటుంబంతోనే సాదాసీదా జీవితం గడుపుతానని తెలిపారు. కుటుంబం, ఊరు, బాల్యస్నేహాలు.. ఈ మూడు మళ్లీ కలవడంతో ఆయన జీవితంలో నూతన అధ్యాయం ప్రారంభమైంది.



### కొడుకు రాకకు ఎదురు చూశా

**–తల్లి ఈరమ్మ**

కొడుకు కోసం ముక్కోటి దేవతలను తన వద్దకు కడుపుకోత లేకుండా చేర్చమని వేడుకున్న ఆ దేవుళ్ళు కరుణించి నా కొడుకును నా దగ్గరికి పంపించారు

# మేయర్ పీఠం ఎస్సీ జనరల్‌కే ఖరారు!

రిజర్వేషన్ ప్రకటనతో ఒక్కసారిగా వేడెక్కిన కార్మిక క్షేత్రం
మేయర్ కుర్చీపై కన్నేసిన హేమాహేమీలు..
పార్టీల్లో మొదలైన టికెట్ల వేట
తుది జాబితాతో తెర దించిన సందిగ్ధత..
సరికొత్త వ్యూహాలకు పార్టీల పదును!

గోదావరిఖని ,ప్రభాతవార్త:

పారిశ్రామిక నగరం రామగుండం నగరపాలక సంస్థ మేయర్ పదవి రిజర్వేషన్ అంశంపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. రాబోయే ఎన్నికల కోసం ప్రభుత్వం ప్రకటించిన తాజా రిజర్వేషన్ల జాబితాలో రామగుండం మేయర్ పీఠాన్ని ఖఎస్సీ జనరల్ఖి కేటగిరీకి కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేయడంతో నగర రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి పెరిగింది. గత కొంతకాలంగా రిజర్వేషన్ల మార్పుపై రకరకాల ఊహాగానాలు సాగాయి. గతంలో ఉన్న రిజర్వేషన్లను పరిగణనలోకి తీసుకుంటూనే, ప్రస్తుత జనాభా నిష్పత్తిని ప్రాతిపదికగా తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎస్సీ జనరల్ (సాధారణ) కేటగిరీకి కేటాయించడంతో ఈసారి పురుషులతో పాటు మహిళా అభ్యర్థులు కూడా పోటీ పడే అవకాశం ఉన్నప్పటికీ, ప్రధాన పార్టీలన్నీ బలమైన పురుష అభ్యర్థుల వేటలో పడ్డాయి. మేయర్ పీఠం ఎస్సీ జనరల్ కావడంతో కార్పొరేషన్ పరిధిలోని కీలక నాయకులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ రిజర్వేషన్ కు అనుగుణంగా గెలుపు గుర్రాలను అన్వేషిస్తున్నాయి. పాత, కొత్త కలయిక: గతంలో కార్పొరేటర్లుగా పనిచేసిన అనుభవజ్ఞులతో పాటు, ఈసారి విద్యావంతులైన యువత కూడా మేయర్ రేసులో నిలిచేందుకు ఆసక్తి చూపుతున్నారు. కార్మిక క్షేత్రమైన రామగుండంలో కార్మిక సంఘాల మద్దతు ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత పెరిగే అవకాశం ఉంది. ఆశావహుల సందడిరిజర్వేషన్ ఖరారు కావడంతో అప్పుడే ఆశావహులు తమ తమ పార్టీల అగ్రనేతలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. టికెట్ తమకే దక్కుతుందన్న ధీమాతో కొందరు నాయకులు అప్పుడే వార్డుల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు. మేయర్ పీఠం దక్కించుకోవడమే లక్ష్యంగా రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. రాబోయే రోజుల్లో ఏ పార్టీ ఎవరిని అభ్యర్థిగా ప్రకటిస్తుందో అన్న అంశం ఇప్పుడు నగరంలో చర్చనీయాంశంగా మారింది. రామగుండం నగరపాలక సంస్థ మేయర్ రిజర్వేషన్ ఖరారు కావడంతో పారిశ్రామిక నగర రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఖఎస్సీ జనరల్ఖిగా ప్రభుత్వం నిర్ణయించడంతో ఇప్పటివరకు మేయర్ పీఠంపై కన్నేసిన పలువురు ఇతర సామాజిక వర్గాల నేతలు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. ఈ నిర్ణయం వల్ల రాబోయే ఎన్నికల్లో ఎదురయ్యే ప్రధాన రాజకీయ పరిణామాలు ఇవే:సామాజిక వర్గాల సమతూకంపై ప్రభావంరామగుండంలో బలమైన ఓటు బ్యాంకు కలిగిన ఇతర వెనుకబడిన తరగతుల (బీ సి) నేతలు ఈసారి మేయర్ పీఠంపై ఆశలు పెట్టుకున్నారు. అయితే, రిజర్వేషన్ ఖఎస్సీ జనరల్ఖి కావడంతో వారంతా ఇప్పుడు తమ వ్యూహాన్ని మార్చుకోవాల్సి వస్తోంది. మేయర్ రేసులో ఉండాలనుకున్న కీలక నేతలు ఇప్పుడు కేవలం కార్పొరేటర్ పదవికే పరిమితం కావాల్సి రావడం లేదా తమ అనుచర ఎస్సీ వర్గ నేతలను రంగంలోకి దింపాల్సి న పరిస్థితి నెలకొంది. సింగరేణి ప్రాంతం కావడంతో ఇక్కడ కార్మిక సంఘాల మద్దతు కీలకం. ఎస్సీ రిజర్వేషన్ నేపథ్యంలో, కార్మిక వర్గాల్లో పట్టున్న ఎస్సీ నాయకులకు గిరాకీ పెరిగింది. ఎస్సీ జనరల్ కావడంతో అటు పురుషులు, ఇటు మహిళలు ఇద్దరూ పోటీ చేసే అవకాశం ఉంది. దీంతో ప్రధాన పార్టీల్లో ఆశావహుల సంఖ్య భారీగా పెరిగింది. ప్రతి డివిజన్ నుంచి ఎస్సీ వర్గానికి చెందిన నేతలు మేయర్ అభ్యర్థిత్వం కోసం పైస్థాయి నేతలపై ఒత్తిడి తెస్తున్నారు. పార్టీల లోపల ఉన్న గ్రూపు రాజకీయాలు ఇప్పుడు ఖమేయర్ అభ్యర్థిఖి ఎంపిక చుట్టూ తిరగనున్నాయి. బలమైన అభ్యర్థిని ఎంపిక చేయడం పార్టీల అధిష్టానానికి సవాలుగా మారింది. రిజర్వేషన్ మార్పు కేవలం అభ్యర్థులనే కాకుండా ఓటర్ల తీర్పును కూడా ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఎస్సీ వర్గాల్లోని ఉప కులాల (మాల, మాదిగ) మధ్య ఉన్న జనాభా ప్రాతిపదికన టికెట్ల కేటాయింపు జరగాలనే డిమాండ్ తెరపైకి వచ్చే అవకాశం ఉంది. నగరంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, కార్మిక సమస్యలు ఈసారి ఎన్నికల్లో ప్రధాన అజెండాగా మారనున్నాయి. రిజర్వేషన్ కేటగిరీ ఏదైనా, స్థానికంగా ప్రజల్లో పట్టున్న నేతలే గెలుపు గుర్రాలవుతారని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి, రామగుండం మేయర్ పీఠం రిజర్వేషన్ ఖరారు కావడం నగర రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయానికి తెరలేపింది. ప్రధాన పార్టీల ఎత్తుగడలు, అభ్యర్థుల ఎంపిక రాబోయే ఎన్నికల ఫలితాలను శాసించనున్నాయి...

## రేపటినుండి అష్టాంగ యోగా ప్రత్యేక శిక్షణ శిబిరం ప్రారంభం

**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం నుండి 11 రోజులపాటు అష్టాంగ యోగ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు యోగా గురువు శ్రీ కోటి కళింగరాజు తెలిపారుఈ మేరకు జూలపల్లి మండల కేంద్రంలో యోగసాధకులతో కలిసి శిక్షణ శిబిరానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యోగా గురూజీ శ్రీ కోటి కళింగరాజు మాట్లాడుతూ ప్రజలందరికీ ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవాలని ఈ అష్టాంగ యోగ ద్వారా శారీరక, మానసిక వికాసం పొందుతారని సురక్షిత పద్ధతుల్లో శరీర శుద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రాచీన కాలం నుండి మన పూర్వీకులు యోగాను అనుసరించి వందల సంవత్సరాలు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా సంతోషకరమైన జీవితాన్ని గడపారని అందుకే నేడు ప్రపంచమంతా మన యోగాను అనుసరిస్తాదని కానీ మనం యోగా పట్ల నిరక్ష్యం వహించడం తగదని పేర్కొన్నారు. అష్టాంగ ఆధునిక పద్ధతుల్లో శంకుప్రక్షాళన, వ్యక్తిత్వ వికాసం, మనోబలం పెంచేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. జూలపల్లి పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకొని తమ సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు బంగారు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అందె శివప్రసాద్, ఎలిగేటి శ్రీనివాస్, కనపర్తి రాజేందర్, అమరగాని ప్రదీప్ కుమార్, భాస్కర్, హన్మంతచారి తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## ఇన్‌స్టాగ్రామ్‌లో బాలికకు వేధింపులు

మైనర్ బాలుడిపై పోక్సో కేసునమోదు

చందుర్తి ప్రభాతవార్త:

సోషల్ మీడియా వేదికగా బాలికను వేధిస్తున్న మైనర్ బాలుడిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ, రమేష్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. చందుర్తికి చెందిన ఓ మైనర్ బాలుడు తన ఇన్‌స్టాగ్రామ్ ఐడి నుండి అదే ప్రాంతానికి చెందిన మైనర్ బాలికకు అసభ్యకరమైన సందేశాలు పంపిస్తూ వేధిస్తున్నాడని తనను ప్రేమించాలని, లేదంటే ఆమె గురించి తల్లిదండ్రులకు అసభ్యకరంగా చెబుతానని బెదిరింపులకు దిగాడు. ఈ విషయంపై బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు, సోషల్ మీడియా ద్వారా అమ్మాయిలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వేధింపులకు గురైతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు.

## విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి

ప్రభాతవార్త, వేములవాడ రూరల్:



కరెంటు షాక్ తగిలి రైతుకు చెందిన ఎద్దు మృతి చెందిన ఘటన రూరల్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే శనివారం దుమాల దేవయ్య తన వ్యవసాయ క్షేత్రంలో శనివారం సాయం త్రం ఎద్దులతో వ్యవసాయ పనులు ముగించుకొని, తిరిగి తన దొడ్డిలోకి ఎద్దులని తీసుకొస్తుండగా, రోడ్డుకు ఆనుకుని ఉన్న, కరెంటు స్తంభానికి వేలాడుతున్న కరెంటు తీగలు ఎద్దుకు తగిలి తగిలి, ఎద్దు షాక్ కు గురై మృతి చెందింది. దీంతో రైతు దేవయ్య కన్నీరుమున్నీరయ్యారు. వ్యవ సాయం మీద ఆధారపడి జీవించే తమను ప్రభుత్వ అధికారులు ఆదుకోవా లని దేవయ్య కోరారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

మద్యానికి బానిసై మనస్తాపంతో పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి జగిత్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన కంచి లింగం గత కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో ఈనెల 15న గురువారం తన ఇంటి సమీపంలో గడ్డి మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలిస్తుండగా, మార్గమధ్యలో శనివారం రాత్రి లింగం మృతి చెందాడు. మృతుడి కుమారుడు కంచి గంగన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి ప్రెస్ క్లబ్ ఆర్థిక సహాయం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి బ్రైట్ వే న్యూస్ ఛానల్ రిపోర్టర్ కల్లెపల్లి ప్రవీణ్ ఇటీవల మరణించగా, అతని కుటుంబానికి ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, సీనియర్ జర్నలిస్టులు కలెశెట్టి రాజు, దుర్గం లక్ష్మన్, ఇజ్జగిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్లను తిరిగి అప్పగించిన పోలీసులు

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామానికి చెందిన ఎర్రం రాములు, ముత్తారం మండల కేంద్రానికి చెందిన నేరెళ్ల కుమార్‌లు ఇటీవల సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు. దీంతో వారు ముత్తారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్లను గుర్తించి, శనివారం ముత్తారం ఎస్ఐ ఎన్. రవికుమార్ తిరిగి బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.




# దివ్యాంగులకు ప్రభుత్వం అండ

కోరుట్ల, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక దివ్యాంగులకు అవసరమైన స్కూటీలు, బ్యాటరీ వాకర్స్, బ్యాటరీ సైకిల్స్, ల్యాప్ టాప్, 5జి ఫోన్ వంటి ఉపకరణాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం పంపిణీ చేసిందని కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణంలోని జువ్వాడి స్వగృహం జువ్వాడి భవన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జగిత్యాల జిల్లాకు చెందిన ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ షాదికారిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల



సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలనేదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. ఉచిత ఉపకారణాలు స్కూటీ లు, బ్యాటరీ వాకర్స్ బ్యాటరీ, సైకిల్ పంపిణీ వారి జీవితాల్లో కొంగొత్త వెలుగులు తీసుకొని వస్తుందన్నారు. దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో ఎదగాలని కోరుకుంటున్నా నన్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలుతున్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా ఉపకరణాలను త్వరలోనే పంపిణీ చేస్తామని, దివ్యాంగుల అవసరాలను గుర్తించి ప్రభుత్వం అనేక పథకాలను రూపొందిస్తుందని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల కు 13, మెట్పల్లి 9, మల్లాపూర్ 15, ఇబ్రహీంపట్నం 4 ఉపకరణాలు, 22 స్కూటీ లు, 7 బ్యాటరీ సైకిల్, 8 వీల్ చైర్, 3 ల్యాప్ టాప్, ఒక 5జి ఫోన్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు అజీజ్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నయీమ్,నాయకులు రిజ్వాన్ పాషా, చిట్యాల లక్ష్మీనారాయణ, తెడ్డు విజయ్, వెంకటస్వామి, వాసిద్, ముజ్జు, దివ్యాంగుల జిల్లా ఉపాధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్ రావు, ముజ్జు,కాంగ్రెస్ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ఉపకరణాలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## డిపో మేనేజర్ కు విశ్రాంతి ఉద్యోగుల వినతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల డిపోలో విశ్రాంతి ఉద్యోగుల సారథ్య కమిటీ పిలుపుమేరకు కోరుట్ల డిపో మేనేజర్ డిపో విశ్రాంతి ఉద్యోగు లు మెమోరండం అందజేశారు. ప్రధాన సమస్యలపై 2017 ఆర్పిఎస్ ఏరియర్స్ చెల్లించాలని అయ్యర్ పెన్షన్ డిడి కట్టిన కార్మికు తక్షణమే పెన్షన్ ఇవ్వాలని పెన్షన్ రిజెక్ట్ అయిన కార్మికులకు సరిచేసి డిమాండ్ లెటర్ పంపించాలని డిఫరెన్స్ ఏరియాసు ఇప్పించాలని పలు సమస్యలపై రాష్ట్ర సారథ్య కమిటీ మేరకు డిపో మేనేజర్ వినతి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు అధ్యక్షులు రానా ప్రతాప్, ప్రభాకర్, కే లక్ష్మణ్, రాస భూమయ్య, శేఖర్, ఫరీద్, సలీం, శంకరయ్య, ధనుంజయ, దాదాపు 50 మంది కార్మికులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనా వల్లంపల్లి విద్యార్థినీలు

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని వల్లంపెల్లి జిల్లా పరిషత్పాఠశాలలో ఈ నెల 18 వ తదీ నుండి నారాయణ పేట లో జరిగే రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు 9 వ తరగతి చదువుతున్న బి.రిషికా, ఎస్. శ్రీ వర్ష ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల లక్ష్మీ నర్సయ్య , పి ఈ టి లక్ష్మణ్ లు తెలిపారు. ఇటీవల కోరుట్ల లో జరిగిన జిల్లా స్థాయి ఖో ఖో అండర్ 14 విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థిని లను గ్రామ సర్పంచ్ సట్ట భూమేష్ వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ వెల్మ సమత నవీన్ రెడ్డి ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు అభినందించారు.



## తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా గాంధారి సుజాత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో శనివారం రోజుతెలంగాణ రాష్ట్ర వార్డుమెంబర్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జక్కని పరంధాములు, గాంధారి సుజాత ని తెలంగాణ ప్రాంత వార్డుమెంబర్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమించారు. ఈ సందర్భంగా గాంధారి సుజాత మాట్లాడుతూ వార్డుమెంబర్లు అందరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ వారి హక్కుల సాధనకై, ప్రజా సమస్యలపై పోరాడుతూ, రాష్ట్రంలో రాజకీయంగా మహిళా సాధికారికతకి కృషి చేస్తానని అదే విధంగా ముఖ్యంగా వార్డుమెంబర్లకి గౌరవవేతనం కోసం రాష్ట్ర స్థాయిలో వార్డుమెంబర్లని ఏకం చేసి ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వార్డుమెంబర్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నవీన్, రాష్ట్ర అధ్యక్షులు పరంధాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల అక్షయ్ కుమార్, గాంధారి మనోహర చారి, శ్రీనివాస్, నిరంజన్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకప్ స్పోర్ట్స్ మీట్ 2025-26

### భీమారం మండలంలో టార్చ్ ర్యాలీ

భీమారం, ప్రభాతవార్త:



సీఎంకప్ స్పోర్ట్స్ మీట్ 2025-26 కార్యక్రమంలో భాగంగా భీమారం మండలంలో టార్చ్ ర్యాలీని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం గుండా సాగిన ఈ ర్యాలీ విద్యార్థులు, యువత ఉత్సాహంతో మార్మోగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి యాళ్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని అన్నారు. ఆరోగ్యవంతమైన మనస్సు ఉన్న విద్యార్థులు విద్యలో కూడా ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. భీమారం సర్పంచ్ చెక్కపల్లి స్వాతి-సంజీవ్, ఎంపిడిఓ పూనెం నీరజా, హెడ్‌మాస్టర్ జవ్వాజి అశోక్, వ్యాయామ ఉపాధ్యాయులు పెసరి తిరుమలేశ్, కండ్లపల్లి కిషోర్, ముత్యాల ప్రశాంత్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కథలాపూర్ లో బిజెపి గెలుపు సంబరాలు

కథలాపూర్ ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ ముంబై తీలీది ఎన్నికల్లో భారీ విజయంతో చరిత్ర సృష్టించడంతో గెలుపు సంబరాలు నిర్వహించి టపాసులు పేల్చి, మిఠాయి పంపిణి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీజేపీ పార్టీని భారీ విజయం అందించిన ముంబై తీలీది ప్రజలకు హృదయ పూర్వక ధన్యవాదలు తెలిపారు రానున్న రోజుల్లో తెలంగాణాలో కూడా బీజేపీ జెండా ఎగరవేస్తాం అని ధీమా వ్యక్తం చేసారు. మండల అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్, నరెడ్ల రవి,కథలాపూర్ మహేష్,బద్రి సత్యం,జిల్లా సత్యం ,యాటకర్ల అశోక్,దండిక లింగం,కాసోజీ ప్రతాప్,వొడ్డాటి సునీల్,ఆరే శివ,వీరేందర్, రాజేష్, రవి,నవీన్,ప్రసాద్,జెలందర్, సాయిరెడ్డి, లింగమూర్తి,కిషోర్,సాయి,కమలాకర్ గంగాధర్, లక్ష్మీనర్సయ్య, వినోద్, శ్రీకాంత్,నాయకులు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ముంబై బీఎంసీ ఘన విజయం

### భీమారంలో గెలుపు సంబరాలు

భీమారం, ప్రభాతవార్త:



ముంబై బీఎంసీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా శనివారం భీమారం మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు నిర్వహించారు. నాయకులు టపాసులు పేల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నేతలు బీజేపీకి విజయం అందించిన ముంబై ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మండల అధ్యక్షులు నాగం శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నిధుల ప్రొసిడింగ్ అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల లోని బార్ అసోసియేషన్ బిల్డింగ్ లో పలు అభివృద్ధి పనుల నిమిత్తం బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు కే.ఆర్ సురేష్ రెడ్డి ద్వారా మంజూరైన 1 లక్ష 50వేల విలువ గల ప్రొసీడింగ్ పత్రాన్ని బార్ అసోసియేషన్ సభ్యులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. న్యాయవాదులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం**

**ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు సుగ్లాంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రుణమాఫీ, వడ్ల కటింగ్ లేకుండా కొనుగోలు, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, రైతు బీమా వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్నిదని అన్నారు. ఒకటవ వార్డులో దాదాపు 2 కోట్ల అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో 10 ఏళ్ల పాటు పరిపాలన వెలగబెట్టిన అప్పటి మాజీ ఎమ్మెల్యే అభివృద్ధి పనుల



పట్ల, అందులో సుల్తానాబాద్ ప్రాంతం పట్ల నిరక్ష ్యంగా వ్యవహరించారని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ టి రమేష్, హౌసింగ్ ఏఈ నవ్య, కాంగ్రెస్ నాయకులు శేఖర్, పన్నాల రాములు, అబ్బయ్య, రాజమల్లు, బిరుదు కృష్ణ, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ గల జర్నలిజానికి మారుపేరు వార్త

**అవినీతి కుంభకోణాలను నిర్భయంగా బయటపెట్టిన ఖ్యాతి కీర్తి**

**వార్త పత్రిక భవిష్యత్తులోనూ మరిన్ని మంచి కథనాలతో ముందుకు సాగాలి**

**నిజాలను నిర్భయంగా వెలికితీయడంలో వార్త ది ప్రత్యేక శైలి**

**జూలపల్లి తహసీల్దార్ బి. వనజ**

**జూలపల్లి,ప్రభాతవార్త:**

ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిలా నిలవాలని జూలపల్లి తహసీల్దార్ బి. వనజ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తెలుగు జాతీయ దినపత్రిక వార్త 2026 క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అనేక అక్రమాలను,అవినీతి కుంభకోణాలను నిర్భయంగా బయటపెట్టిన ఘనత వార్త దినపత్రికకు ఉందని కొనియాడారు.ఎప్పటికప్పుడు వాస్తవాలను ప్రజలకు చేరువ చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికలు కీలక పాత్ర పోషించాలని ఆమె



సూచించారు.అదే స్ఫూర్తితో వార్త పత్రిక భవిష్యత్తులోనూ మరిన్ని మంచి కథనాలతో ముందుకు సాగాలని,పాఠకులందరి మన్ననలను పొందాలని ఆమె ఆకాంక్షి ంచారు.బాధ్యతాయుతమైన జర్నలిజంతో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జూలపల్లి వార్త రిపోర్టర్ కత్తెర్ల శ్రీనివాస్,డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్,జూలపల్లి ఉప సర్పంచ్ కొప్పుల మహేష్,వార్డు సభ్యులు ఆవుల రాజ్ కుమార్,ఏదుల్ల కనకయ్య,మెరుగు రమేష్ పాల్గొన్నారు.

## కొలనూరు సమ్మక్క జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**ఓదెల,ప్రభాతవార్త:**



ఓదెల మండలం లోని కొలనూరు గ్రామ గుట్టలో వెలసిన సమ్మక్క సారలమ్మ జాతర వాల్ పోస్టర్ ను శనివారం శివపల్లి తన నివాసంలో కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురాతనమైన ,కొలనూరు గ్రామ సమ్మక్క సారలమ్మ జాతర ఈ జాతరకు గతంలో ఎన్నడు లేని విధంగా రూపాయలు 95 లక్షలతో తారు రోడ్డు నిర్మాణాన్ని 20 రోజులలో నిర్మించినట్లు తెలిపారు ఇక్కడ జాతరకు మహారాష్ట్రతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి అధికంగా సంఖ్యలో భక్తులు రానుండడంతో జాతరలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించే విధంగా అధికారులకు ఆదేశించినట్లు ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లె కనకయ్య, మాజీ సర్పంచ్ సామ డిల్లిశంకర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవి,సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ కొలిపాక మదనయ్య తోపాటు కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బైకు ఆటో ట్రాలీ ఢీకొని వ్యక్తి మృతి

**ఓదెల, ప్రభాతవార్త:**



బైకు ట్రాలీ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు ఈ సంఘటన ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో ఈ ప్రమాదం జరిగింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుంపుల గ్రామ ఎస్సీ కాలనీ సమీపంలో కాల్వ శ్రీరాంపూర్ వెళ్లే ప్రధాన రహదారి మూల మలుపు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది ఒక బైకు ట్రాలీ ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తారుపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణగా గుర్తించారు మృతి చెందిన బాలకృష్ణ జమ్మికుంట నుండి తారపల్లి పోయే తరుణంలో ఎదురుగా ఆటోట్రాలీ వచ్చి ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు ఈ ఘటన స్థలానికి పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## నాంపల్లి గుట్టపై ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానం

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గుట్టపై త్వరలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన విమానాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. నాంపల్లి గుట్టపై ప్రసాదం కౌంటర్ సమీపంలో పనులు కొనసాగుతుండగా, ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. పనుల పురోగతి పరిశీలించి, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్‌కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ భక్తులకు ఆహ్లాదం పంచేందుకు పనులు, అలాగే ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన విమానాన్ని, ఇతర పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ర్యాంప్ ఏర్పాటు చేయాలని, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.

# గోవులకు వైద్య పరీక్షలు

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన తిప్పాపురం గోశాలలో ఉన్న గోవులకు శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. విఎఎస్, ఎడి, డిఎల్ ల్యాబ్ వైద్య బృందం గోవులకు ఈ వైద్య పరీక్షలు చేపట్టింది. ఈ సందర్భంగా గోవుల నుంచి బ్లడ్ శాంపిల్స్ సేకరించి, పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు తరలించారు. ఈ కార్యక్రమాన్ని ఈవో రమాదేవి స్వయంగా గోశాలకు వెళ్లి పరిశీలించారు. గోవుల ఆరోగ్య సంరక్షణపై తగిన సూచనలు చేశారు.

# కేటీఆర్‌కు అయ్యప్ప ప్రసాదం అందజేసిన కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను కలిశారు. శబరిమల యాత్ర ముగించుకున్న అనంతరం ఆయన కేటీఆర్‌కు అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని అందజేసి, ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి దీవెనలు కేసీఆర్, కేటీఆర్‌లకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.

## పత్రికా రంగంలో కీలకంగా వార్త జాతీయ దినపత్రిక

**ముత్తారం, ప్రభాతవార్త:**



పత్రికా రంగంలో వార్త జాతీయ దినపత్రిక కీలకంగా పని చేస్తోందని ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం వార్త జాతీయ దినపత్రిక రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ముత్తారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా ముత్తారం మండల వార్త విలేఖరి అక్కల నారాయణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తాయని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా ఉంటాయని అన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**రామగిరి, ప్రభాతవార్త:**



రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని రామగిరి ఎస్ఐ తాడవేని శ్రీనివాస్ అన్నారు. శనివారం అరైవ్ అ్కలెవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తాడవేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలను నడపవద్దని, రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఉండాలని సూచించారు. రోడ్డు భద్రత, అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా ఏర్పాట్ల అంశాలపై మహిళలు రంగవల్లులు ప్రదర్శించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన మహిళలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ స్వామి, ఏపీఎం దొమ్మడి పద్మ, సెర్ప్ సిబ్బంది శంకర్, బాపు, శ్రీధర్, మహిళలు పాల్గొన్నారు.

## కెనాల్‌లో పడి యువకుడు మృతి



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లిలోని చందనపల్లిలో గల డబుల్ బెడ్ రూం ఇండ్ల ఏరియాకు చెందిన సయ్యద్ సహద్ (19) డి83 కెనాల్‌లో పడి ఈత రాక కొట్టుకుపోయి మృతి చెందాడని పెద్దపల్లి టౌన్ ఎస్ఐ లక్ష్మణ రావు తెలిపారు. పెద్దపల్లిలోని ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో సెకండియర్ చదువుతున్న సయ్యద్ సహద్ శుక్రవారం వారి మేకలు మేపడానికి వెళ్లగా, అందాజ 2గంటల సమయంలో చందపల్లి శివారులోని డి 83 కెనాల్‌లో మేకలు పడిపోవడంతో వాటిని తీసే క్రమంలో మృతుడు ప్రమాదవశాత్తు అందులో పడి ఈత రాక కొట్టుకుపోయాడు. అతని గురించి గాలిస్తుండగా శనివారం ఉదయం పవర్ హౌస్ వద్ద అతని మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని తండ్రి ఖాదర్ ఫిర్యాదు మేరకే కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

మెట్పల్లి అర్బన్, ప్రభాత వార్త:

ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు తెలంగాణ ప్రజల గొంతుక, క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి అకుల హన్మండ్లు కార్యాలయంల లో శనివారం అత్యంత ఉత్సాహంగా, అభిమానుల, కార్యకర్తల మధ్య జరిగాయి. మల్లన్న అభిమానులు మరియు కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమములో నియోజక వర్గం నాయకులు ఆకుల అంజయ్య, మారంపల్లి మధు, ఆకుల బుచ్చయ్య, మరియు కార్యకర్తలు పోల్గొన్నారు. స్థానిక నేతలు, ప్రజా సంఘాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో యువత పాల్గొని మల్లన్నకు మద్దతు ప్రకటించారు. అన్యాయం ఎక్కడ జరిగినా ప్రశ్నించే గొంతుక మల్లన్న అని, ఆయన నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉండి ప్రజా సేవలో కొనసాగాలని ఈ సందర్భంగా అభిమానులు ఆకాంక్షించారు. నిరుపేదలకు అన్నదానం..ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు అన్నదానం మెట్ పల్లి పట్టణంలోని నిరుపేదలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే రజిత



తన పార్టీ శ్రేణులతో కలిసి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ధ్వారా సుమారు 100 మంది నిరుపేదలకు శనివారం అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ.... నిరుపేదల అభ్యున్నతి కొరకు నిరంతరం పోరాటం చేస్తున్న తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా 100 మందికి అన్నదానం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్టు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే రజిత తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మండల అధ్యక్షులు సుంకెట మోనిక, మహిళా పట్టణ అధ్యక్షులు క్యాతం లావణ్య, జోరిగే శ్రీనివాస్, సురేష్, అమ్మచారిటేబుల్ ట్రస్ట్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో కమల వికాసం సాధ్యమేనా?

**రామగుండం పారిశ్రామిక క్షేత్రంలో ఉనికి చాటేందుకు బీజేపీ తహతహ**

**జాతీయ భావజాలం, కేంద్ర పథకాలే అస్త్రాలు**

**క్షేత్రస్థాయిలో బలోపేతంపై దృష్టి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలం గాణలో కీలకంగా మారిన రామ గుండం నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఈసారి సత్తా చాటాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పట్టుదలతో ఉంది. గత ఎన్నికలతో పోలిస్తే రాష్ట్రంలో పార్టీ గ్రాఫ్ పెరగడం, ఇటీవలి పార్లమెంటు ఎన్నికల సరళిని బేరీజు వేసుకుంటూ నగరంలో కాషాయ జెండా ఎగురవేయాలని వ్యూహరచన చేస్తోంది. అయితే, అధికార కాంగ్రెస్, పటిష్టమైన యంత్రాంగం ఉన్న బీఆర్ఎస్ మధ్య బీజేపీ ఏ మేరకు ఓట్లు చీల్చుతుందన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చగా మారింది.

### ఓటు బ్యాంకు పెరిగినా..

గెలుపు గుర్రాలు ఎక్క?రామగుండం నియోజకవర్గంలో బీజేపీ బలం గత కొన్నేళ్లుగా క్రమంగా పెరుగుతూ వస్తోంది. ముఖ్యంగా యువతలో జాతీయవాద భావజాలం పెరగడం, ప్రధాని మోదీ ప్రభావం పట్టణ ప్రాంత ఓటర్లపై స్పష్టంగా కనిపిస్తోంది.

### పార్లమెంటు ఎన్నికల ఊపు:

గత సార్వత్రిక ఎన్నికల్లో ఈ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో బీజేపీకి ఆశాజనకమైన ఓట్లు పోలయ్యాయి. అనేక డివిజన్లలో కమల దళం రెండో స్థానంలో నిలవడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది.

### బలమైన అభ్యర్థుల వేట:

ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ, ప్రతి డివిజన్‌లో గెలిచే సత్తా ఉన్న ఖిమాన్‌ఖి లీడర్ల కొరత బీజేపీని కొంత వేధిస్తోంది. ఇతర పార్టీల నుంచి అసంతృప్త నేతలను చేర్చుకుని బరిలోకి దింపాలని జిల్లా నాయకత్వం యోచిస్తోంది.

### కార్మిక క్షేత్రంలో పాగా వేసేనా?

రామగుండం అంటేనే సింగరేణి, ఎన్టీపీసీ, ఎఫ్‌సీఐ వంటి భారీ పరిశ్రమల నిలయం. ఇక్కడ కార్మిక సంఘాల మద్దతు లేకుండా విజయం సాధించడం అసాధ్యం. భారతీయ మజ్దూర్ సంఘ్ ద్వారా కార్మికుల్లోకి చొచ్చుకుపోవాలని బీజేపీ చూస్తోంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ అంశంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొడుతూ, కేంద్రం అందిస్తున్న నిధులను ప్రజలకు వివరించాలని భావిస్తోందినిరుద్యోగ సమస్య, స్థానికత వంటి అంశాలను అస్త్రాలుగా చేసుకుని యువతను తమవైపు తిప్పుకునేందుకు పార్టీ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం ముమ్మరం చేస్తోంది.

### త్రిముఖ పోరులో లాభమెవరికి?

సాధారణంగా రామగుండంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ప్రధాన పోటీ ఉంటుంది. అయితే, బీజేపీ బలంగా రంగంలోకి దిగితే ఓట్ల చీలిక తప్పదు. పట్టణంలోని వ్యాపారస్తులు, మధ్యతరగతి ఓటర్లు బీజేపీ వైపు మొగ్గు చూపితే, అది అధికార పార్టీకి గండి కొట్టే అవకాశం ఉంది.

### కార్పొరేషన్ పీఠంపై గురి

మేయర్ పీఠం ఎస్సీ జనరల్ కావడంతో, ఆ వర్గంలో పట్టున్న నాయకులను ఆకర్షించేందుకు బీజేపీ అగ్రనేతలు మంతనాలు జరుపుతున్నారు. "ఢిల్లీలో అధికారం.. గల్లీలో అభివృద్ధి" అనే నినాదంతో బీజేపీ ప్రజల్లోకి వెళ్తోంది. అభ్యర్థుల ఎంపికలో రాజీ పడకుండా, క్షేత్రస్థాయి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటే రామగుండం కార్పొరేషన్‌లో బీజేపీ కింగ్ మేకర్‌గా మారినా ఆశ్చర్యపోనక్కర్లేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

# రామగుండం కమిషనరేట్ పరిధిలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన చర్యలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వ్యాప్తంగా రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పిస్తూ వ్యాసరచన, ముగ్గుల, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతాయుతమైన దృక్పథం ఏర్పడేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. దేశంలో జరుగుతున్న రోడ్డు



ప్రమాదాల్లో ఎక్కువ శాతం మానవ తప్పిదాల వల్లనే నంభవిస్తున్నాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలిపారు. చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చన్నారు. విద్యార్థులు ఈ అవగాహనను తమ కుటుంబ సభ్యులు, సమాజంలోనూ పంచుకోవాలని తెలిపారు. అదేవిధంగా, భవిష్యత్ పౌర్యులైన విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, సురక్షి త ప్రయాణానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల ఖర్చుల వివరాలు 45 రోజుల్లో సమర్పించాలి

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులందరూ తమ ఎన్నికల ఖర్చుల వివరాలను ఎన్నికల తేదీ నుంచి 45 రోజుల్లోగా తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటికీ ఖర్చుల వివరాలు సమర్పించని అభ్యర్థులు మండల పరిషత్ కార్యాలయంలోని అసిస్టెంట్ ఎక్స్‌పెండేచర్ ఆఫీసర్ వద్ద స్క్రూటినీ చేయించుకుని, అవసరమైన పత్రాలతో కలిసి ఖర్చుల వివరాలను వెంటనే సమర్పించవచ్చని అధికారులు తెలిపారు. నిర్దేశిత గడువులోగా ఎన్నికల ఖర్చుల వివరాలు సమర్పించని అభ్యర్థులను ఎన్నికల సంఘం తదుపరి ఎన్నికల్లో పోటీ చేయుటకు అనర్హులుగా నమోదు చేస్తుందని హెచ్చరించారు. దశల వారీగా చివరి తేదీలు మొదటి దశ అభ్యర్థులు జనవరి24 చివరి తేదీ, రెండో దశ అభ్యర్థులు జనవరి27 చివరి తేదీ, మూడో దశ అభ్యర్థులు జనవరి30 చివరి తేదీ కావున గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరూ ఈ విషయాన్ని గమనించి ఎటువంటి ఆలస్యం లేకుండా తమ ఎన్నికల ఖర్చుల వివరాలను సమర్పించి, భవిష్యత్ ఎన్నికల్లో అనర్హతకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# మెట్‌పల్లి వార్త



## సమాజంలో పత్రికల పాత్ర కీలకం

డీఎస్పీ అడ్లూరి రాములు.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని మెటుపల్లి డీఎస్పీ అడ్లూరి రాములు అన్నారు. పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో వార్త తెలుగు జాతీయ దినపత్రిక నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను డీఎస్పీ రాములు శనివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ..నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో వార్త మెటుపల్లి డివిజన్ ఆర్సీ ఇంచార్జి బిజ్జారపు నవీన్, టియూడబ్ల్యూజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కోటగిరి దశరథం, వార్త సీనియర్ పాత్రికేయులు లక్కం మల్లేష్ యాదవ్, ప్నాపట్టి అనిల్, రాచమల్ల చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదల పట్ల జాగ్రత్త వహించాలి

ఆత్మనగర్‌లో అరైవ్ అలైవ్ కార్యక్రమం.

సిఐ అనిల్ కుమార్.





**మెట్ పల్లి,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ప్రతీ ప్రయాణం సురక్షితం కావాలని మెటుపల్లి సిఐ అనిల్ కుమార్ అన్నారు. రాష్ట్ర డిజిపి, జిల్లా ఎస్పీ ల ఆదేశాల మేరకు మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో శనివారం మెటుపల్లి పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఐదవ రోజు కార్యక్రమంలో భాగంగా మహిళా, కుటుంబ సంరక్షణ గూర్చి మహిళకు వివరించారు. ఈసందర్భంగా సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ..కుటుంబ సమేతంగా ప్రయాణిస్తుప్పుడు రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండ పాటించాలని పేర్కొన్నారు. అనంతరం ఎస్ఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ..వాహనాలు నడుపుతున్నప్పుడు సీటు బెల్టు, హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదనీ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలని, ప్రజల సంక్షేమం కోసమే ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చిలివేరి విజయ విజయ్ గౌడ్, ఉప సర్పంచ్ సంపంగి యమున మైసరెడ్డి, మాజీ ఎంపీపీ పాలెపు నీల, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు బండ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి కృప ప్రజలపై ఉండాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

శ్రీరామలింగేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలు మండల ప్రజలపై ఉండాలని కోరుకున్నానని స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర ఎస్ సి సెల్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.మండలంలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి జాతరలోభాగంగా శనివారం నిర్వహించిన రథోత్సవంలోఆయనతో పాటు మాజీ విప్ ఆరెపల్లి మోహన్ పాల్గొన్నారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,మాజీ విప్ ను గ్రామ సర్పంచ్ పండుగ సునీత తిరుపతి, ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.ఆలయ పూజారులు,ధర్మకర్తలు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు.ఈ



కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె అయిలయ్య,పార్టీ నాయకులు పసుల వెంకటి,ఒగ్గు రమేశ్, మంజులరమేశ్,రాజు, బాల్ రెడ్డి,రవీందర్ రెడ్డి, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారము ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో పలువురికి కనెక్షన్లు అందజేశారు. రూ. 625 కోట్ల వ్యయంతో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా దేశంలో 25 లక్షల మంది ఆడపడుచుల కళ్ళలో వెలుగులు నింపే దిశగా ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. గతంలో 10.58 కోట్ల మంది అర్హులైన మహిళలకు ఉచిత ఎల్పిజి గ్యాస్ పంపిణీ చేయడంతో పాటు వారికి 300 రూపాయలు సబ్సిడీ అందిస్తున్నట్లు వివరించారు. గ్యాస్ కనెక్షన్లు అందుకున్న పలువురు మహిళలు ఈ సందర్భంగా ప్రధానమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.



కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ ఆలెపు రవీందర్, సర్పంచులు బండ సుకన్య, పొన్నాల మహేష్, ఉపసర్పంచ్ నవీన్ కుమార్, నాయకులు కొక్కు దేవేందర్ యాదవ్, దేవసాని కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, పత్తి స్వామి రాజు నర్సింలు, డాక్టర్ సత్యనారాయణ, సర్వోత్తమ్, కృష్ణ కాంత్, రాజు, మహేష్, దుర్గేష్, దేవేందర్ యాదవ్, రాజిరెడ్డి, దేవరాజు, రాకేష్ లతోపాటు పలువురు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే క్రీడలకు ప్రోత్సాహం

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

విద్యార్థి దశ నుంచే క్రీడలకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సీఎం కప్ పోటీల ప్రారంభం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శనివారం సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఒలింపిక్స్ లో దేశం నుంచి ఎక్కువ సంఖ్యలో పతకాలు సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రజా ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. సీఎం కప్ పేరిట రాష్ట్రంలోని గ్రామ స్థాయి నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించేలా ప్రోత్సాహం




అందిస్తుందని తెలిపారు. వివిధ క్రీడ విభాగాల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామాల నుంచి షెడ్యూల్ ప్రకారం పోటీలు నిర్వహిస్తుందని వివరించారు. క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు, శిక్షణ అందిస్తుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తుందని, యువత, విద్యార్థులకు ఉత్తమ శిక్షణ, ఉపాధి కల్పించే అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు.

## రేపాకలోఉచిత వైద్య శిబిరం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని రేపాక గ్రామ పంచాయతీ ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ మల్లేశం శనివారం పేర్కొన్నారు.సుప్రీం హాస్పిటల్ డాక్టరు తిరుపతి నేతృత్వంలో రేపాక పాలక వర్గం ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే శిబిరములో బిపి పరీక్ష,రక్త పరీక్ష,షుగర్,సిబిసి,ఈసీజీ పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి ఉచిత మందులు అందించనున్నట్లు సర్పంచ్ తెలిపారు.

## థాయిలాండ్ లో గోల్డ్ మోడల్ సాధించిన రైతుకు సన్మానం



**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి మండలం చిన్న లింగాపూర్ గ్రామానికి చెందిన కోడిముంజ ప్రవీణ్ థాయిలాండ్ లో గోల్డ్ మోడల్ సాధించాడు.తన చిన్ననాటి మిత్రుడు రైతు,ప్రవీణ్ ను మహిమల శ్రీకాంత్ రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రవీణ్ మల్బరి షూట్ హార్వెస్టర్ను రూపొందిచ్చాడు..ఈ మిషన్ మల్బరి కొమ్మలను కత్తిరించడంతో పాటు ఒకేసారి వాటిని కట్టలుగా కడుతుంది.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మా మిత్రుడు అద్భుతమైన మిషన్ రూపొందించడం గర్వంగా ఉందన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళా కేటాయింపు వార్డు సభ్యుల రిజర్వురు ఖరారు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళ కు కేటాయించారు . సిరిసిల్ల పట్టణంలోని 39 వార్డుల కు సంబంధించిన రిజర్వేషన్ అధికారులు శనివారం ప్రకటించారు . సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ స్థానం జనరల్ మహిళకు రిజర్వ్ చేశారు. మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు ఎస్టీ జనరల్, ఎస్సీ మహిళ 8 వార్డు , ఎస్సీ జనరల్ 1, 22, బీసీ మహిళలకు రిజర్వు చేయబడిన వార్డులు 03, 04, 05, 10, 31, 38, 39 . బిసి జనరల్ కోసం రిజర్వు చేయబడిన వార్డులు 02, 07, 11, 13, 14, 16, 17, 20 . జనరల్ మహిళలకు రిజర్వు చేయబడిన వార్డులు 06,09,15,18,23,27,28, 29,30,36,37 . జనరల్ స్థానాలు వార్డులు 19, 21, 24, 25, 26, 32,33,34,35 రిజర్వేషన్ లు చేశారు. రిజర్వేషన్ ప్రకటనలతో పట్టణంలో మున్సిపల్ రాజకీయ సందడి నెలకొంది

## మైనార్టీల అభివృద్ధికి పాటు పడుతాము

**కాల్వశ్రీరాంపూర్.,ప్రభాతవార్త.**

అభివృద్ధికి అందరం పాటు పడతామని సర్పంచ్ లు అన్నారు. మండల కేంద్రంలో మైనార్టీ సంఘం మండల అధ్యక్షుడు ఎండి ఆఫీసొద్దీన్ అలియాస్ గోరేమియా అధ్యక్షతన శనివారం మండలంలోని 24 గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచులు మాట్లాడుతూ హిందూ ,ముస్లింలు ఈ దేశంలో ఐక్యంగా కలిసి ఉంటే ప్రపంచ దేశాలు కూడా మన దేశంతో పాటు కలిసి వస్తాయి అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లింలు ఉన్నారని, వారికి ఏ సమస్యలున్న మా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులతోపాటు ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి హఫీజోద్దీన్, మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి ఇబ్రహీం, ఎండి రహీంఖాన్, రాజ్ మహమ్మద్, ఎండి మునిర్, ఎండి ఫకీర్, ఎండి రహీం, ఎండి తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## గ్రామ పంచాయతికి మంచి నీటి కూలర్ వితరణ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని వల్లంపట్ల గ్రామ పంచాయతీకి గ్రామ వాసి గర్రెపెల్లి కిషన్ సరోజన శనివారం మంచి నీటి కూలర్ ను అందించారు.రానున్న రోజుల్లోగ్రామ పంచాయతీ కి వచ్చి పోయే బాధితుల కోసం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ళ విజయ్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి,వార్డు సభ్యులు మందాల నరేందర్,బోయిని రుచిత రంజిత్,ఎరవెల్లి వెన్నెల ఆంజనేయులు, లింగంపల్లి నాగరాజు, మల్లమారి మధు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని జంగంరెడ్డి పల్లెలో ఉన్న రామలింగేశ్వర స్వామి వారిని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం దర్శించుకున్నారు.మూడు రోజుల జాతర ఉత్సవములో భాగంగా రథోత్సవములో పాల్గొని అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమములో జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మేన్ సిద్దం వేణు,పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా బాబు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని రేపాక గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షునిగా గూడ బాబు శనివారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారని మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. నియామక పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా క్యాంపు కార్యాలయములోఅందుకున్నారు.బాబు మాట్లాడుతూ నాపై నమ్మకముతో పదవి కట్ట బెట్టినందుకు తూచా తప్పక పార్టీ కోసం కష్ట పడుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేశం,ఉప సర్పంచ్ మహేష్ తదితరులు ఉన్నారు.

## వాహనాలను కండిషన్ లో ఉంచుకోవాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

వాహనాలను కండిషన్ లో ఉంచుకోవాలని ఏ ఎం వి ఐ పృధ్విరాజ్ అన్నారు.రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శనివారం రోజు జిల్లాలో విస్తృత వాహన తనిఖీలు చేశారు . వాహనాల పొల్యూషన్ టెస్టింగ్ నిర్వహించారు వాహనం కండిషన్లో ఉండాలని సూచించారు .కండిషన్ లేని వాహనాలకు పొల్యూషన్ సర్టిఫికెట్ అందజేయరాదని తెలిపారు. ప్రతి వాహనము ఇంజన్ ను వాహనదారులు తనిఖీ చేసుకోవాలని అన్నారు .పొల్యూషన్ సర్టిఫికెట్ లేని వాహనములను సీజ్ చేస్తామని అన్నారు .జిల్లాలో వాహన పొల్యూషన్ తనిఖీ వాహనములు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇట్టి తనిఖీల్లో రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓబులాపూర్ లో వారసంత ప్రారంభం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని ఓబులాపూర్ గ్రామములో శనివారం సాయంత్రం వార సంత ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ వికృతి స్నేహ లక్ష్మా రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌఖర్యార్థం వార సంత కూర గాయల అంగడి ఆరంభించామన్నారు.నిత్యం అవసరముండే కూరగాయల కోసం గ్రామస్తులు సుదూర ప్రాంతాలకు వెళ్లే ఇబ్బందులను దూరం చేశామని,సంత వల్ల గ్రామ రైతులకు, నిరుద్యోగులకు వార వారం ఉపాధి లభిస్తుందన్నారు.కావున గ్రామస్తులు వినియోగించుకోవాలని సర్పంచ్ సూచించారు.

# జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు రిజర్వేషన్‌లు ఖరారు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల రిజర్వేషన్ ల కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ ల కార్యక్రమం నిర్వహించారు. దీనిప్రకారం కౌన్సిలర్ పదవులకు రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు జనరల్ కేటగిరీల వారిగా ఖరారు చేశారు. తదనంతరం మహిళలకు కేటాయించిన రిజర్వేషన్లను డ్రా పద్ధతి ద్వారా ఖరారు చేశారు. ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా మున్సిపాలిటీల రిజర్వేషన్ లు ఖరారు చేశామని మరియు మహిళా రిజర్వేషన్ లు డ్రా పద్ధతి ద్వారా ఖరారు చేశామని తెలిపారు. ఈ రిజర్వేషన్ ల కార్యక్రమం పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం సజావుగా సాగేలా



రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, మరియు ప్రజలు సహకరించాలని కోరారు. రిజర్వేషన్ ల వివరాలను అధికారికంగా నమోదు చేసి, ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, మున్సిపల్ కమిషనర్ లు, ప్రత్యేక అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరికి కళాశాల అభివృద్ధికై వినతిపత్రాన్ని అందజేసిన సిబ్బంది

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎస్. కె. ఎన్. ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ , సైన్స్ కళాశాల, జగిత్యాల అభివృద్ధికి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. శనివారం ఎస్. కె. ఎన్. ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ , సైన్స్ కళాశాల (ఎస్ కే ఎన్ ఆర్ జి ఏ ఎస్ సి), జగిత్యాల యాజమాన్యం మరియు అధ్యాపక బృందం, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలుసుకుని కళాశాల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాల కోసం మహిళలు మరియు పురుషులకు వేర్వేరు వసతి గృహాలు (హాస్టల్స్), ఆడిటోరియం నిర్మాణం, అలాగే కొత్త పీజీ (పోస్ట్ గ్రాడ్యుయేట్) కోర్సుల మంజూరు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రిని అభ్యర్థించారు. ఈ సదుపాయాలు అమలులోకి వస్తే, జగిత్యాల ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య మరింత అందుబాటులోకి వస్తుందని వివరించారు. వినతిపత్రానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్. కె. ఎన్. ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ , సైన్స్ కళాశాల విద్యార్థులు మరియు సిబ్బంది అంతా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూల స్పందనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిపాదిత వసతులు మరియు విద్యా విస్తరణలు త్వరలోనే అమలులోకి వచ్చి, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతాయని కళాశాల వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్, వైస్ ప్రిన్సిపాల్ డా. ఏ. శ్రీనివాస్, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ ఆఫీసర్, జులజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. పర్లపల్లి రాజు, వాణిజ్య విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ అంకం గోవర్ధన్, కళాశాల అధ్యాపకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కష్టపడాలి

### -మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందాలి

### -మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి అత్యధిక స్థానాల్లో గెలుపొందాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ రావు అధ్యక్షతన జగిత్యాల, రాయికల్ మున్సిపాలిటీల ఎన్నికల సన్నాహక సమావేశం శనివారం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశంలో రానున్న మున్సిపాలిటీ ఎన్నికలపై పార్టీ నాయకులకు విస్తృతంగా దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ , కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ ఎల్ రమణ జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ మంత్రి రాజేశం గౌడ్ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఒరుగంటి రమణారావు మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు ఈ సమావేశానికి హాజరయ్యారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార పార్టీకి ధన బలం, అధికార బలం




ఉంటాయని, కానీ బీఆర్ఎస్‌కు ప్రజాబలం ఉందని నొక్కి చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం లో జరిగిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల మనసులో ఉన్నాయని ఈశ్వర్ పేర్కొన్నారు. అధికార పార్టీ డబ్బు, అధికారంతో పోటీ చేసినా, ప్రజల మద్దతు బీఆర్ఎస్ కు బలమని ఆయన తెలిపారుపార్టీ మారిన వారి గురించి బాధపడాల్సిన అవసరం లేదని, బిఆర్ ఎస్ ఉద్యమ పార్టీ, ఇలాంటి ఒడిదుడుకులు చూసిన పార్టీ అని గుర్తు చేశారు రానున్న ఎన్నికల వ్యూహాలను, ప్రజల సమస్యలను చర్చించి గెలుపు మార్గాల్లో ముందుకు సాగాలని నిర్దేశించారు. జగిత్యాల జిల్లాను 2016లో కెసిఆర్ ప్రభుత్వం ఏర్పరచింది. బీఆర్ఎస్ పాలిత ప్రభుత్వం కాలంలో మెడికల్ కాలేజీ, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి. జగిత్యాల జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికల విజయాలను కెసిఆర్‌కు బహుమతిగా సమర్పించాలని పిలుపునిచ్చారు.

# జగిత్యాల వార్త

## అంబారీపేటలో ప్రజాబాట కార్యక్రమం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:




జగిత్యాల అర్బన్ మండలం అంబరిపేట గ్రామంలో విద్యుత్ శాఖ సహాయక ఇంజనీర్ శ్రీధర్ గ్రామ సర్పంచ్ గొడిసెల గంగాధర్ సమక్షంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ విద్యుత్ వినియోగదారులు విద్యుత్ పరికరాలు ఉపయోగించేటపుడు సురక్షిత నియమాలు పాటించాలని, రైతులు మోటార్ల దగ్గర కెపాసిటర్లు ఉపయోగించాలని అలాగే విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారం కోసం సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 1912 ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉప సర్పంచ్ గంగాధర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ రాజమల్లయ్య, స్థానిక అసిస్టెంట్ లైన్మెన్ సంతోష్ పలువురు రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ 44వ వార్డుకు చెందిన దాత్రిక సూరన్న గుండె పోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . వెంట మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, అడువల లక్ష్మణ్, దాసు, ఫరూక్, నరేందర్, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు చలిగల్ విద్యార్థి కౌశిక్ ఎంపిక

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ చలిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థి కౌశిక్ మెట్ పల్లి లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభ కనబరిచి 18 వ తేదీ నుండి అదిలాబాద్ లో జరుగనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా తరుపున పాల్గొననున్నాడని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లతా దేవీ తెలిపారు. ఈ సందర్భముగా పాఠశాల లో ఎంపిక అయిన విద్యార్థి కౌశిక్ ను, పిడి వెంకట లక్ష్మిని ప్రధానోపాధ్యాయురాలు లతాదేవి, పాఠశాల చైర్మన్ నిరటి సుకన్య, సర్పంచ్ జున్ను రాజేందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

## హైదరాబాద్‌లో బీజేపీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక భేటీ

గోదావరిఖని ,ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సోమరపు లావణ్య, అరుణకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బీజేపీ రాష్ట్ర పార్టీ నాయకులు, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాంచందర్ రావు, తెలంగాణ ప్రభారి అభయ్ పాటిల్‌తో పాటు పలువురు రాష్ట్ర స్థాయి నేతలను కలిశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ముఖ్యంగా రామగుండం కార్పొరేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించి, అక్కడ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఈ భేటీలో ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని వ్యూహాత్మకంగా ముందు కెళ్లాలని, ప్రతి డివిజన్‌లో బీజేపీ బలం పెంచడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొం దించాలని నేతలు సూచించినట్లు తెలిసింది. నిర్ణయించినట్లు సమాచారం. పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయి ప్రచారం, నాయకులు–కార్యకర్తల సమిష్టి కృషితో విజయం సాధిస్తామన్న నమ్మకాన్ని నేతలు వ్యక్తం చేశారు. మున్సిపల్



## ఆలయ అభివృద్ధికి పాటుపడతా....

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం అల్గునూర్ గ్రామంలోని శ్రీగంగమ్మకట్ట మైసమ్మ ఆలయ అభివృద్ధికి పాటుపడతానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. ఎస్డీఎఫ్ కింద 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గంగమ్మకట్టమైసమ్మ గుడి ప్రహరీ గోడను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



తమ్మనవేణి రమేశ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. గ్రామప్రజలు కూడా ఆలయ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అంతేకాకుండా గ్రామానికి సంబంధించిన సమస్యలు తన దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గంగమ్మ కట్టమైసమ్మ గుడి చైర్మన్ గోదుమ వెంకన్న, ధర్మకర్తలు పాశం బాలయ్య, వెంకర్ల నగేష్,జి.కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ ఎంపీపీ శ్రీగిరి రంగారావు, పార్టీ జిల్లా కార్యాలయ ఇంచార్జి గోపు మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది లక్షి ్మనారాయణరెడ్డి, కంది అశోక్ రెడ్డి, కాలువ మల్లేశం, కాత కొమురయ్య, చిందం కిష్టయ్య, దాసరి నాగేందర్, ముంజ శ్రీకాంత్, పాశం కిరణ్, ఐతం మహేశ్, నర్సింగాపూర్ సర్పంచ్ పెరుక రవీందర్, మహాత్మానగర్ సర్పంచ్ సంపత్, ఉప సర్పంచ్ ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ బూత్ ను పటిష్టం చేయండి...

### జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవారెడ్డి.

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ప్రతీ బూత్ ను పటిష్టపర్చేలా బీజేపీ కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవారెడ్డి సూచించారు. బూత్ నిర్మాన్ అభియాన్ కార్యక్రమం సందర్భంగా శనివారం కొత్తపల్లి లో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వాసుదేవరెడ్డి మాట్లాడుతూ జాతీయ పార్టీ ఇచ్చిన సూచనల మేరకు ప్రతీ బూత్ లో 12 మందితో కమిటీ ని ఏర్పర్చే విదంగా ప్రణాళిక చేసుకోవాలని పేర్కొన్నారు. బిఎల్ఏ 2 ను తప్పకుండా నియమించాలని తెలిపారు. ఇప్పటికే కమిటీ నియామకమైనట్లయితే అట్టి కమిటీ ని పునఃపరిశీలన చేయాలని అధ్యక్షులతో పేర్కొన్నారు. ప్రతీ బూత్ లో 6 కార్యక్రమాలను తప్పకుండా నిర్వహించాలని తెలిపారు.ఈ నెల 20 నుండి 25 వరకు బూత్ నిర్మాన్ అభియాన్ ను పూర్తి చేయాలని కోరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,ఉప సర్పంచ్ అందె శేఖర్, బిజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, మండల కార్యదర్శి పడాల శ్రీనివాస్,కోశాధికారి పిస్క క్రిష్ణకిశోర్,కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కానుగంటి మధుకర్ రెడ్డి,దళిత మోర్చా ఉపాధ్యక్షులు ఉప్పులేటి జీవన్,జంగ సునీల్ రెడ్డి, బూత్ అధ్యక్షులు రామిడి మహేందర్ రెడ్డి, సతీష్,కామెర వెంకటేష్, మహేష్,ప్రవీణ్, సుగుణాకర్, శ్రీనివాస్, మల్లేశం,తదితరులు పాల్గొన్నారు



## మోడల్ స్కూల్లో అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల

### ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్

చిగురుమామిడి, ప్రభాత వార్త

:చిగురుమామిడి మండలంలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 6 వ తరగతిలో ముల్కనూర్ మోడల్ స్కూల్ లో ప్రవేశము కొరకు 7, 8, 9,10 తరగతులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కొరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని ముల్కనూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ శనివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.వీరు మాట్లాడుతూ ముల్కనూర్ మోడల్ స్కూల్లో ఖాళీ గా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు ఆన్లైన్ దరఖాస్తులు ఈ నెల 28వ తేదీ నుండి నుండి వచ్చే ఫిబ్రవరి 28వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. అందుకు గాను ఓసీ విద్యార్థులు 200 రూపాయలు, ఎస్సి,ఎస్టీ,బీసీ, ఈ డబ్ల్యూ ఎస్‌విద్యార్థులు 125 రూపాయలు ఆన్లైన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు.ఏప్రిల్ 9 నుండి హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకొనవచ్చున్నారు.ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19వ తేదీ న నిర్వహించబడునన్నారు.మరిన్ని వివరాల కొరకు ప్రభుత్వ వెబ్ సైట్ సందర్శించగలరని ప్రిన్సిపాల్ కోరుతున్నారు.

## రామంచ అభివృద్దే ప్రధాన లక్ష్యం

### సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం రామంచ గ్రామం లో శనివారం రోజున సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులతో కలిసి



విద్యుత్ ప్రజాబాట పేరుతో గ్రామం మొత్తం కలియ తిరిగారు. గ్రామం లో అవసరమగు నూతన విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చెయ్యటం, ప్రతి వీధిలో, కూడళ్ళలో, మూల మలుపుల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చెయ్యటం వంటి కార్యక్రమం నిర్వహించారు. రామంచ గ్రామం లో రాత్రి సమయంలో ఏ వీధిలోనైనా చీకటి లేకుండా చూడటమే అని సర్పంచ్ కిషన్ రెడ్డి అంటున్నారు. గ్రామం లో త్రాగు నీరు, విద్య, వైద్యం, పారిశుధ్యంపై ప్రధాన దృష్టి సారించడం జరుగుతుందన్నారు. వీరి వెంట విద్యుత్ ఏఈ ప్రకాశం, ఉపసర్పంచ్, పాలక వర్గం సభ్యులు, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 3లో ఉద్యోగం సాధించిన నవాబుపేట యువకుడు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన ఎడెల్లి శ్రీనివాస్ శనివారం రోజున ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 3ఫలితాల్లో ప్రభుత్వ ఉద్యోగం సాదించాడు. గ్రూపు 3 పోస్టులలలో భాగంగా ఫైనాన్స్ విభాగం లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించాడు. ఇతడి చిన్న తనం లోనే తల్లిదండ్రులు చనిపోయారు. అయినా ఏ మాత్రం ధైర్యం సడలకుండా చిన్న తనం నుండే హైదరాబాద్ లో ఉంటూ తోచిన పని చేసుకుంటూ పట్టు వదలకుండా ప్రయత్నం చేసి ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గూళ్ల రజిత రాజు, గ్రామస్థులు శ్రీనివాస్ ను అభినందిస్తున్నారు. ఎంతో కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం తమ గ్రామానికి మంచి పేరు తేవడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీనివాస్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు.






## క్రీడలు శారీరకంగా ఉల్లాసాన్ని ఇస్తాయి..

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామంలో గ్రామస్థాయి క్రికెట్



పోటీలను సర్పంచ్ గుంటి లావణ్య ప్రారంభించారు. ముందుగా ఇరు జట్ల ఆటగాళ్ల పరిచయం చేసుకుని అనంతరం టాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుంటి లావణ్య మాట్లాతూ క్రీడలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆటలపై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. గ్రామ యువ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,క్రీడా కారులు గ్రామస్థులు యువకులు పాల్గొన్నారు

## సిఐటియు ఆధ్వర్యంలో జీపు జాత

వీణవంక, ప్రభాత వార్త:

కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 19 జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా జీపు జాత ను చేపట్టగా అందులో భాగంగా శనివారం వీణవంక మండలానికి చేరుకోగా మండల సిఐటియు కన్వీనర్ పిల్లి రవి యాదవ్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీపు జాత ను ఉద్దేశించి సిఐటియు, కార్మిక సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టం యధావిధిగా కొనసాగించాలని, విభిజి రాంజీ చట్టం ఉప సంహరించుకోవాలని, విత్తన సవరణ, విద్యుత్ సవరణ బిల్లును ఉప సంహరించుకోవాలని చేసే ధర్నాకు జిల్లా నలుమూలల నుండి రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పుల శంకర్, సుంకరి సంపత్, అనుబంధ సంఘాల నేతలు మర్రి రవీందర్, మంత్రి రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పలపల్లి ఇసుక క్వారీ పై ఆర్డీఓ విచారణ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని ఇప్పల పల్లి ఇసుక క్వారీ కాంట్రాక్టర్ తన హద్దులు దాటి తమ వ్యవసాయ బావులు, పైపులైన్, మోటార్ల ను ధ్వంసం చేసి ఇసుక తరలిస్తున్నారని, దీంతో రైతు లు పంటలకు సాగు నీరుకు ఇబ్బంది మారిందని రైతులు చేసిన ఫిర్యాదు మేరకు గత రెండు రోజులుగా జరుగుతున్న విచారణలో భాగంగా శనివారం హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు మైనింగ్ సహాయ సంచాలకుడు, తహశీల్దార్, మరి ఇతర శాఖల అధికారులతో కలిసి జియోలాజిస్ట్ తో భౌగోళికంగా ఇసుక తోడే హద్దులు దాటి ఇసుక ను తీసినట్లు తేలిందని, దీనికి మొదలు శుక్రవారం రైతులు తమ పరిధిలోకి రావద్దని అడ్డుకట్ట వేసుకోగా, అట్టి కట్టను తొలగించి తిరిగి కాంట్రాక్టర్ మట్టి రోడ్ ను వేయగా, ఇసుక నింపకుండా లారీలను అడ్డుకొనగా అప్పటికే బందోబస్తు కోసం వచ్చిన రూరల్ సిఐ లక్ష్మి నారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి లు వారిని వారింపచేసి, తదుపరి చర్యల కోసం నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపనున్నట్లు ఆర్డీఓ తెలిపారు. ఈ విచారలో మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ రాఘవ రెడ్డి, తహశీల్దార్ రాజమల్లు, రైతులు పాల్గొన్నారు.



# హుజురాబాద్, జమ్మికుంట ధర్మపీఠాలపై.. దళితరత్నాలు..




## హుజురాబాద్ మున్సిపల్ ఎస్సి మహిళ, జమ్మికుంట మున్సిపల్ ఎస్సి జనరల్.. సర్వత్ర దళితుల హర్షం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 70 స్వాతంత్ర్య పంచాయితీరాజ్ వ్యవస్థలో హుజురాబాద్ మున్సిపాలిటీకి మొట్టమొదటిసారిగా ఎస్సి మహిళ రిజర్వేషన్ రావడం జమ్మికుంట మున్సిపాలిటీలో రెండోవసారి ఎస్సి జనరల్ రిజర్వేషన్ రావడం పట్ల కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని దళిత సామాజిక వర్గాలు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నాయి. హుజురాబాద్‌లో ఏనాడు గ్రామపంచాయితీ నుండి నగరపంచాయితీ, మున్సిపల్ వరకు ఎస్సి మహిళకు చైర్మన్ పదవి దక్కలేదు. మొట్టమొదటిసారిగా మున్సిపాలిటీ మూడోసారి దళిత మహిళకు రావడం జమ్మికుంట మున్సిపాలిటీకి రెండోవ సారి రావడం అంబేద్కర్ కలలు కన్న దళిత సామాజిక వర్గానికి రిజర్వేషన్లలో సముచితస్థానం లభించిందని దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. వ్యాపార కేంద్రాలైన రెండు పెద్ద మున్సిపాలిటీలలో దళిత సామాజిక వర్గానికి రిజర్వేషన్లలో ధర్మపీఠాలపై పాలన కొనసాగించే రాజ్యాధికారం రావడం దళితరత్నాలకు మేలు జరిగినట్లయింది. శనివారం ఉదయం వరకు రెండు మున్సిపాలిటీల పరిధిలో అనేక కోణాలలో జనరల్ అని, బిసి జనరల్ అని, జనరల్ మహిళ అని, ఎన్నో ఊహగాణాలతో సామాజిక మాద్యమాలలో వచ్చిన వదంతులకు ప్రభుత్వం వార్డు సభ్యులకు, చైర్మన్ పదవులకు ఎన్నికల కమీషన్ రిజర్వేషన్లు ప్రకటించడంతో ఒక్కసారిగా పుకార్లకు తెరపడింది. 70 సంవత్సరాల చరిత్రలో రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాలలో ఏ నియోజకవర్గంలో దళిత సామాజిక వర్గానికి జరగనటువంటి మేలు 2021 ఉప ఎన్నికలో అప్పటి ప్రభుత్వం హుజురాబాద్ నియోజకవర్గంలో దళితబంధు పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని అమలు చేయడంతో వేలాది కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా బలపడ్డాయి. ఇంకను కొంతమేర దళితబంధు పథకం కింద ఈ నియోజకవర్గంలోని దళిత సామాజిక వర్గానికి కొంత మేరకు నిధులు రావాల్సి ఉంది. అయిన్పటికి గతంలో ఏ పాలక ప్రభుత్వాల హాయంలో కూడా ఒకే నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలకు దళిత సామాజిక వర్గానికి మున్సిపల్ అధికార పీఠాలు రెండు చోట్ల దళితులకు దక్కడం ఈ రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల కమీషన్ పారదర్శకంగా.. సృజనాత్మకంగా దళిత జనాభా నిష్పత్తిని పరిగణలోకి తీసుకుని రాష్ట్రంలోని 121 మున్సిపాలిటీలలో జమ్మికుంట మున్సిపాలిటీ ఎస్సి జనాభాలో 24వ స్థానంలో ఉండగా, హుజురాబాద్ మున్సిపాలిటీలో ఎస్సిల జనాభా 29వ స్థానంలో ఉంది. అంబేద్కర్ కలలు కన్న రిజర్వేషన్లు అక్షరాల దర్పణంగా నిలబడడంతో ఇదిగో ఈ క్రింది విధంగా ఉన్నాయి. హుజురాబాద్ మున్సిపాలిటీ పరిదిలో ఎస్టి జనరల్ 15వ వార్డు, ఎస్సి మహిళలకు 5వ వార్డు, 10వ వార్డు, 30వ వార్డు, ఎస్సి జనరల్ 6వ వార్డు, 7వ వార్డు, 9వ వార్డులు కేటాయించగా, బిసి మహిళలకు 2వ వార్డు, 22వ వార్డు, 25వ వార్డు, 27వ వార్డు, బిసి జనరల్ 11వ వార్డు, 14వ వార్డు, 21వ వార్డు, 28వ వార్డు కేటాయించారు. జనరల్ మహిళ 1వ వార్డు, 4వ వార్డు, 8వ వార్డు, 13వ వార్డు, 16వ వార్డు, 18వ వార్డు, 20వవార్డు, 23వ వార్డు కేటాయించగా, జనరల్ స్థానాలు 3వ వార్డు, 12వ వార్డు, 17వ వార్డు, 19వ వార్డు, 24వ వార్డు, 26వ వార్డు, 29వ వార్డు హుజురాబాద్ మున్సిపల్‌లో మొత్తం 30వార్డులకు రిజర్వేషన్ ఖరారు చేసారు. ఇది ఇలా ఉండగా.. జమ్మికుంట మున్సిపాలిటీలో రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్టి జనరల్ 18వ వార్డు కేటాయించగా, ఎస్సి మహిళలకు 5వ వార్డు, 10వవార్డు, 24వ వార్డు కేటాయించగా, ఎస్సి జనరల్ 8వ వార్డు, 16వ వార్డు, 17వ వార్డు కేటాయించగా, బిసి మహిళకు 1వ వార్డు, 6వ వార్డు, 12వ వార్డు, 26వ వార్డు కేటాయించగా, బిసి జనరల్‌కు 11వ వార్డు, 21వ వార్డు, 28వ వార్డు, 29వ వార్డు కేటాయించగా, జనరల్ మహిళ 2వ వార్డు, 3వ వార్డు, 13వ వార్డు, 14వ వార్డు, 15వ వార్డు, 20వ వార్డు, 22వ వార్డు, 25వ వార్డు, జనరల్ 4వ వార్డు, 7వ వార్డు, 9వ వార్డు, 19వ వార్డు, 23వ వార్డు, 27వ వార్డు, 30వ వార్డు కేటాయించారు. దీనితో అనేక సామాజిక వర్గాల్లో రిజర్వేషన్ల ప్రక్రియపై కొన్ని వర్గాలు హర్షం వ్యక్తం చేయగా, మరికొన్ని వర్గాలు పెదవి విరిచాయి. ఎప్పటి నుండో కలలు కన్న మరికొన్ని సంపన్న వర్గాలకు ఈ రిజర్వేషన్లు ఎంతో మాత్రం రుచింపలేదు. అయినప్పటికి ఆయా రాజకీయ పార్టీల అధేశాల మేరకు స్థానిక నేతలు నియోజకవర్గ ఇంచార్జిలు గెలుపు గుర్రాల కోసం మల్లగుల్లాలు పడుతున్నారు. రెండు రోజులు గడుస్తే గానీ ఎవరి బల బలాలు ఎలా ఉంటాయో.. వేచి చూడాల్సిందే.




## ఘనంగా వ్యాసరచన పోటీలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని స్థానిక కాకతీయ ఈ టెక్నో హైస్కూల్ లో జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో



పదవి తరగతికి చెందిన వి. శ్రీనిధి మొదటి బహుమతి, ప్రియాంక సింగ్ రెండవ బహుమతి, టి. సంజన మూడవ బహుమతి లు గెలుచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... పిల్లలు క్రమశిక్షణతో పెరిగి ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎస్ఐ, కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ అవెర్నేని సుధాకర్ రావు, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

**-- జడ్‌పిహెచ్ఎస్ గర్ల్స్ జమ్మికుంటలో...**

జడ్‌పిహెచ్ఎస్ గర్ల్స్ జమ్మికుంటలో ఆరో తరగతి చదువుతున్న పచ్చిమట్ల మేఘవర్షిని అండర్ - 12 కేటగిరి సబ్ జూనియర్ 60 మీటర్ల రన్నింగ్ నందు 18న ఆదిలాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీకి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్, పిడి శ్రీలత లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్, మండల విద్యాధికారి హేమలత, పాఠశాల పిడి శ్రీలత, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

**-- జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థిని ఎంపిక**

హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఇనుముల రిషిక ఈనెల 27 నుండి 31 వరకు రాంచీలో జరిగే జాతీయ స్థాయి హాకీ అండర్ - 17 విభాగంలో పోటీలకు ఎంపికైంది. ఇటీవల వనపర్తిలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ అండర్ - 17 బాలికల హాకీ పోటీలు జరగగా అందులో అత్యంత ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎస్జీఎఫ్ సెక్రటరీ రవి కుమార్ తెలిపారు. జాతీయ స్థాయి హాకీ పోటీలకు రిషిక ఎంపికైనందుకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... తమ పాఠశాలలో చదువుతో పాటు ఆటలలో కూడా ముందుండేలా ప్రోత్సహిస్తామని, దీనికి పాఠశాలలో ఒక ప్రణాళికతో ముందుకు వెళుతూ సరైన శిక్షణ అందిస్తామని తెలియజేస్తూ రిషిక ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్ర రహదారి పై రవాణా శాఖ స్పెషల్ డ్రైవ్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు తక్కువగా జరిగే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శనివారం హుజురాబాద్ పట్టణంలోని వరంగల్, కరీంనగర్ రాష్ట్ర రహదారి పై వాహనాల తనిఖీలను ఎంవిఐ కంచి వేణు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన వాహనాల ధ్రువపత్రాలను ఫిట్ నెస్ కలిగి ఉందా లేదా అని విషయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి భద్రత నియమాలు పాటించాలని అన్నారు. వాహనదారులకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, వాహనాల నడిపే ప్రతి ఒక్కరూ అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండి మద్యం సేవించకుండా రహదారి భద్రతా నియమాలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. వాహన సామర్థ్యం తప్పనిసరి అంటే వాహనానికి ఉండాల్సిన ఫిట్‌నెస్, పనితీరు, భద్రత, చట్టబద్ధమైన అవసరాలు తీర్చడం తప్పనిసరి అని అన్నారు. వాహన నైపుణ్యాలు (డ్రైవింగ్), రోడ్డు నిబంధనల పాటించడం, వాహన నిర్వహణ ముఖ్యమైనవని, పాత వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికేషన్, ఓవర్‌లోడ్ చేయకపోవడం వంటివి తప్పనిసరి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ సురేష్ పాల్గొన్నారు.



## హుజురాబాద్ జిల్లా సాధనకు అఖిలపక్షం నిరాహార దీక్ష

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ జిల్లా సాధన సమితి జేఏసి ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అఖిలపక్ష ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ కేంద్రంగా జిల్లా సాధన కోసం ఈ ప్రాంత ప్రజలు 2011 నుండి ప్రభుత్వాన్ని అధికారులను నాయకులను కోరుతున్నారని అన్నారు. 14 మండలాలతో కూడిన హుజురాబాద్ జిల్లా ను ఏర్పాటు చేయాలని గతంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ కమిటీకి దరఖాస్తు చేశారని అన్నారు. గత ప్రభుత్వం జిల్లాల ఏర్పాటు సమయంలో అనేక ఉద్యమాలు ఈ ప్రాంత ప్రజలు నిర్వహించారని అన్నారు. హుజురాబాద్ ప్రాంతానికి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో ఒక ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. హుజురాబాద్ జిల్లాను పివి పేరుతో ఏర్పాటు చేయాలని అనేక సార్లు వివిధ వేదికల వద్ద డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ఇటీవల రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాసనసభలో జిల్లాలను శాస్త్రీయంగా పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు ప్రకటించారని, దానికి అనుగుణంగా ప్రజల ఆకాంక్షకు మేరకు హుజురాబాద్ ను జిల్లాగా చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో సైతం హుజురాబాద్ ను జిల్లా చేస్తామని పెట్టారని, జమ్మికుంట ఎన్నికల బహిరంగ సభలో అప్పటి పిసిసి అధ్యక్షులు, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు. హుజురాబాద్ ను జిల్లాగా ప్రకటించడం వల్ల ఈ ప్రాంతంలోని 14 మండలాలు ప్రయోజనం పొందుతాయని అన్నారు. హుజురాబాద్ జిల్లా ఏర్పాటు కోసం అన్ని రాజకీయ పార్టీలు, ఈ ప్రాంత మేధావులు, నిరుద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారస్తులు ఐక్యంగా జేఏసీగా ఏర్పడి పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షను గుర్తెరిగి జిల్లా ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని కోరారు. హుజురాబాద్ జిల్లా సాధన కోసం అఖిలపక్ష ఆధ్వర్యంలో చేస్తున్న నిరాహార దీక్షను శనివారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సందర్శించి వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. రాజకీయాలకతీతంగా హుజురాబాద్ జిల్లా సాధన కోసం జేఏసి ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, జిల్లా ఏర్పాటు చేయడమే కాకుండా దీనికి పివి పేరు పెట్టడానికి సహకరిస్తానని ప్రణవ్ అన్నారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసి కన్వీనర్ భీమోజు సదానందం, ముక్కెర రాజు, బండ శ్రీనివాస్, పొడిశెట్టి వెంకట్రాజం, పి. ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం లతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.





# సింగరేణి కార్మిక పక్షపాతి యూనియన్ టిబిజికెఎస్

### -యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి
### -టిబిజికెఎస్‌లో భారీగా చేరికలు

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

గతంలో గుర్తింపు సంఘంగా సింగరేణి కార్మికులకు 70కి పైగా హక్కులను సాధించిన టిబిజికెఎస్ కార్మిక పక్షపాతి యూనియన్ అని అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. సింగరేణి ఓసిపి 3 ఎస్అండ్‌డి సెక్షన్‌లో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం గేట్ మీటింగ్ జరిగింది. ముఖ్య అతిథిగా యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి హాజరయ్యారు. ముందుగా వివిధ యూనియన్ల నుంచి 30 మంది టిబిజికెఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిబిజికెఎస్ గుర్తింపు సంఘంగా కారుణ్య నియామకాల ద్వారా 14వేల మంది కార్మిక వారసులకు ఉద్యోగాలు ఇప్పించిందని, గత గుర్తింపు కార్మిక సంఘాలు పెండిరగ్‌లో పెట్టిన 3400 మందికి ఒకే దఫా ఉద్యోగాలు ఇప్పించిన చరిత్ర కూడా టిబిజికెఎస్‌దేనని అన్నారు. ఎక్స్టర్నల్ నోటిఫికేషన్ ద్వారా 42 పైచిలుకు ఉద్యోగాలు మొత్తంగా సింగరేణిలో 21వేల కొత్త ఉద్యోగాలు టిబిజికెఎస్ ఆధ్వర్యంలోని సాధించడం జరిగిందని, ఇది కేసీఆర్ ప్రభుత్వానికి సింగరేణి కార్మికుల పట్ల ఉన్న శ్రద్ధను తెలియజేస్తుందన్నారు. ప్రస్తుత గుర్తింపు,



ప్రాతినిధ్య సంఘాలు విఫలమయ్యాయని, ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేసిన పాపన పోలేదన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రయత్నం చేయడం లేదని, దీంతో సింగరేణి మునుగడే ప్రశ్నార్ధకం చేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. త్వరలోనే సింగరేణి పరిరక్షణ కొరకై టిబిజికెఎస్ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా యాత్ర చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్.ప్రభాకర్ రెడ్డి, చెల్పూరి సతీష్, బొడ్డు రమేష్, మామిడి తిరుపతి, హరిప్రసాద్, కొప్పుల శ్రీనాథ్, దాసరి శ్రీనివాస్, లింగారెడ్డి, గెల్లు సదయ్య, రాజమౌళి, అశోక్, వెంకటేశ్వర్లు, రాజేశం, రాకేష్, రాజశేఖర్, రవీందర్, రాంకుమార్, సాయి తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## విద్యార్థులకు రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ 2026 మాసోస్తవాల భాగంగా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ చంద్రకుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ పట్టణంలోని ఆల్ ఫోర్స్ హై స్కూల్, ఇండియన్ పబ్లిక్ స్కూల్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత పై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే ట్రాఫిక్ రూల్స్, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ప్రస్తుత తరుణంలో యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి మృతి చెందుతున్నారని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమములో అదనపు ఎస్సైలు ,ఏఎస్ఐలు ,పోలీసులు, విద్యార్థిని విద్యార్థులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజకీయ జోక్యంతో సింగరేణిని భ్రష్టు పట్టిస్తున్నారు

### ఎస్‌సిఇయు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి
### ఎస్‌సిఇయు ఆర్జీ 2 9వ మహాసభలు విజయవంతం

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



రాజకీయ జోక్యంతో సింగరేణిని భ్రష్టు పట్టిస్తున్నారని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్‌సిఇయు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. ఎస్‌సిఇయు సింగరేణి ఆర్జీ 2 ఏరియా 9వ మహాసభలు యూనియన్ ఆఫీస్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు హాజరయ్యారు. సిఐటియు జెండాను సీనియర్ నాయకులు ఎస్.రాజయ్య ఆవిష్కరించారు. అధ్యక్ష వర్గము మీటింగును ప్రారంభించగా కుంట ప్రవీణ్ కుమార్ గత రెండు సంవత్సరాల కార్యకలాపాల నివేదిక, అకౌంట్స్‌ను సభ్యుల ముందు ప్రవేశపెట్టారు. దీనన్ని ప్రతినిధులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం 31 మంది బ్రాంచ్ కమిటీ, అందులో నుండి 15 మంది ఆఫీస్ బేరర్స్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భానోత్ వినయ్, కార్యదర్శిగా కుంట ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా మామిడాల శ్రీహరి, చీఫ్ ఆర్గనైజర్ సెక్రెటరీగా సంపత్ కుమార్, ఉపాధ్యక్షులుగా వెంకన్న, భూమయ్య, సాంబారావ్, సారంగం, నరసింహారావు, సహాయ కార్యదర్శులుగా రాంప్రసాద్, రామ్ సాగర్, శ్రావణ్, వినయ్, తిరుపతి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలకు బ్రాంచ్, ఫిట్ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజా రెడ్డి మాట్లాడుతూ నేడు ఎస్‌సిఇయు రాష్ట్ర 17వ మహాసభలు మందమర్రిలో జరుగనున్నాయని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## పోగొట్టుకున్న ఫోన్ అందజేత

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన చెప్యాల సదయ్యకు శనివారం పోగొట్టుకున్న ఫోను స్థానిక ఎస్సై వెంకటేష్ అందించారు వివరాలు ఇలా ఉన్నాయి .మండల కేంద్రానికి చెందిన సదయ్య కథ కొన్ని రోజుల క్రితం ఫోన్ పోగొట్టుకోవడం తో స్థానిక పోలీస్ స్టేషన్లో చేశారు పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ .. ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా,దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సి.ఈ ఐ ఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశం ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని సూచించారు.

## కదంబాపూర్‌లో విద్యుత్ శాఖ ప్రజా బాట

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని కదంబపూర్ గ్రామంలో శనివారం సర్పంచ్ కర్రె గట్టయ్య, విద్యుత్ శాఖ అధి కారులు కలిసి గ్రామంలో వి ద్యుత్ శాఖ ప్రజా బాట కార్యక్ర మాన్ని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో లో వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఏడీఈ, ఏ ఈ, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సమస్యల పరిష్కారమే లక్ష్యం

గోదావరిఖని ,ప్రభాతవార్త:

నగరంలోని 60వ డివిజన్‌లో ప్రజాపాలనలో భాగంగా విద్యుత్తు సమస్యల పరిష్కారానికి శనివారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు తాజా మాజీ కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఉచిత విద్యుత్తు పథకం వర్తించని అర్హుల వివరాలను సేకరించారు. ప్రమాదకరంగా ఉన్న పాత విద్యుత్తు స్తంభాలను తొలగించి, కొత్తవి వేయాలని సబ్ ఇంజినీర్ రచనను కోరారు. గతంలో 48వ డివిజన్‌లో ఆరు ట్రాన్స్‌ఫార్మర్లు, త్రీఫేస్ లైన్లు ఏర్పాటు చేసి విద్యుత్తు ఇబ్బందులు తొలగించామని, అదే తరహాలో ఇక్కడా సమస్యలు పరిష్కరిస్తామని విద్యా లక్ష్మణ్ గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యుత్తు శాఖ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు కాడ విజయకుమార్, బుక్క ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వైద్యాధికారి సంపత్ రెడ్డికి వినతి పత్రం అందజేత

### -ఆశా వర్కర్ల విధులు బహిష్కరణ

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో పాఠకుల రజిత,తేలుకుంట గ్రామానికి చెందిన కుక్కల పోచమ్మ అనారోగ్యాలరీత్యా మృతి చెందగా,వారికి గత మూడు నెలల జీతం ఇవ్వలేదని ఆశా వర్కర్లు తెలిపారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి ని వివరణ కోరగా పై అధికారుల ఆదేశానుసారం తుది నిర్ణయం తీసుకుంటానని తెలిపారు.దాతల సహకారం తో వారికి ఆర్థిక సహకారాన్ని అందించాలని కోరారు.తమ తోటి ఆశా కార్యకర్త లు అనారోగ్య రీత్యా మృతి చెందగా వారికి జీతాన్ని అందించాలని డాక్టర్ సంపత్ రెడ్డికి వినతి పత్రం అందించి,వారికి జీతం అందించేంతవరకు విధులకు హాజరుకామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజిత,శారద,జోష్ణ, లక్ష్మి,తిరుపతమ్మ,వసంత,ఈశ్వరి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ పట్టా రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

### -మంథని ఆర్డీఓకు బాధిత రైతుల వినతి

రామగిరి, ప్రభాతవార్త:

పట్టా భూములతో సమానంగా అసైన్డ్ భూమి పట్టా కలిగిన రైతులకు కూడా ప్రభుత్వపరంగా నష్టపరిహారం చెల్లించాలని అసైన్డ్ భూమి రైతులు కోరారు. శనివారం మంథని ఆర్డీఓ సురేష్‌కు అసైన్డ్ భూమి రైతులు వినతి పత్రం అందజేశారు. రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల మేడిపల్లి శివారులో 220 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్కు కోసం తీసుకుంటున్న క్రమంలో పట్టా భూములతో సమానంగా అసైన్మెంట్ పట్టా కలిగిన రైతులకు కూడా సమానంగా ధర చెల్లించాలని, పట్టా భూములతో రైతులకు ఏ విధంగా చెల్లిస్తున్నారో నష్టపరిహారం అదేవిధంగా అసైన్మెంట్ పట్టా కలిగిన రైతులకు కూడా చెల్లించాలని జీవో కూడా ఉందని, అధికారులు కూడా పలు సమావేశాలలో చెప్పడం జరిగిందన్నారు. పట్టా భూములతో సమానంగా నష్ట పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారని, అసైన్మెంట్ పట్టగల రైతుల కూడా అదేవిధంగా నష్టపరిహారం చెల్లించాలని వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. వినతి అందజేసిన వారిలో ఖండే పోషం, ధర్మల వెంకటేష్, కొండ అంజన్న, భోగే ప్రకాష్, అంగూరి రమేష్, అంగూరి నారాయణ, దాసరి రామచందర్, దాసరి సురేష్, పోరెం శ్రీహరి, స్వామి తదితరులున్నారు.



# చొప్పదండి మున్సిపల్ పీఠం ఎస్సీ మహిళా కు కేటాయింపు

**రసవత్తరంగా రాజకీయం అభ్యర్థి వేటలో పార్టీల నాయకులు**

**రిజర్వేషన్లను ప్రకటించిన అధికారులు**

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పురపాలక సంఘం పీఠం ఎస్సీ మహిళకు రిజర్వ్ చేశారు ఎన్నికల అధికారులు మున్సిపల్ రిజర్వేశాలను ప్రకటించడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది చొప్పదండి పురపాలక పీఠాన్ని ఎస్సీ మహిళకు కేటాయించడంతో పలు రాజకీయ పార్టీల నాయకులు మహిళ అభ్యర్థుల కోసం వేటలో ఉన్నారు ఆ పీఠానికి ఎవరు సరైన వారు అనే కోణంలో రాజకీయ పార్టీల నాయకులు పరిశీలన చేస్తున్నారు సమాజంలో గుర్తింపు ఉండి అనుభవం ఉన్నవారికి పార్టీ టికెట్లను కేటాయించాలని ఆలోచనలు పలు రాజకీయ పార్టీలఅధిష్టానం ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం చొప్పదండి పురపాలక సంఘంలో 14 వార్డులు ఉన్నాయి గతంలో పురపాలక సంఘం ఏర్పడిన సందర్భంలో జనరల్ లేడీ కి ఈ పీఠం రిజర్వ్ చేయగా ప్రస్తుతం ఎస్సీ మహిళకు రిజర్వ్ చేశారు 14 వార్డులలో మొదటి స్థానాన్ని ఎస్సి కి కేటాయించగా రెండవ వార్డును జనరల్ మహిళ మూడవ వార్డును జనరల్ మహిళ నాలుగో వార్డును ఎస్సీ జనరల్ ఐదవ వార్డును ఎస్సీ మహిళ ఆరో వార్డును ఎస్టీ జనరల్ ఏడవ వార్డును జనరల్ మహిళకు ఎనిమిదో వార్డును బీసీ జనరల్ కు 9వ వార్డును జనరల్ పదో వార్డును జనరల్ 11 వార్డును బీసీ జనరల్ 12 వార్డును జనరల్ మహిళ పదమూడో వార్డును జనరల్ మహిళ 14వ వార్డును బీసీ మహిళకు కేటాయించారు ఈ 14 వార్డులలో ఐదో వార్డు ఎస్సీ మహిళ కావడంతో ఈ వార్డులో రాజకీయం జోరందుకునే అవకాశం ఉంది ఒకటి నాలుగు వార్డులలో ఎస్సీ జనరల్ కావడంతో జనరల్ స్థానాల నుండి మహిళలు పోటీ చేస్తే ఈ మూడు స్థానాలలో మహిళలకు ఎస్సీ మహిళా చైర్మన్ దక్కి అవకాశం ఉంది ఒకటో వార్డులో 997 ఓట్లు ఉండగా రెండో వార్డులో 919 మూడో వార్డులో 1005 నాలుగో వార్డులో 998 ఐదవ వార్డులో 1043 ఆరో వార్డులో 10 82 ఏడవ వార్డులో 926, 8వ వార్డులో 994 9వ వార్డులో 94 4పదవ వార్డులో 999 11 వార్డులో 963 12 వ వార్డులో 1008 13వ వార్డులో 970 14 వ వార్డులో 1068 ఓట్లు ఉన్నాయి ఇందులో పురుషులు 6,743 కాగా మహిళలు 7173 ఉన్నారు మొత్తం చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో 13 916 ఓటర్లు ఉన్నారు అధికారులు వాటిలో వారీగా రిజర్వేషన్లను ప్రకటించడంతో ఆశావాహులు ఏఏ వార్డులలో పోటీ చేయాలో నిర్ధారణ చేసుకుంటున్నారు కొన్ని పార్టీలకు వార్డుల వారీగా అభ్యర్థులు కూడా దొరికే అవకాశాలు లేవని రాజకీయ నాయకులు విశ్లేషిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం ముందస్తుగానే పార్టీ అభ్యర్థులను ఖరారు చేసుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం




వార్డుల వారీగా రిజర్వేషన్లు

| | |
|---|---|
| 1వ వార్డు | SC |
| 2వ వార్డు | జనరల్ మహిళ |
| 3వ వార్డు | జనరల్ మహిళ |
| 4వ వార్డు | SC |
| 5వ వార్డు | SC మహిళ |
| 6వ వార్డు | ST |
| 7వ వార్డు | జనరల్ మహిళ |
| 8వ వార్డు | BC |
| 9వ వార్డు | జనరల్ |
| 10వ వార్డు | జనరల్ |
| 11వ వార్డు | బీసీ |
| 12వ వార్డు | జనరల్ మహిళ |
| 13వ వార్డు | జనరల్ మహిళ |
| 14వ వార్డు | BC మహిళ |

# చొప్పదండి వార్త



## మల్యాల108 అంబులెన్స్‌లో మగ బిడ్డ ప్రసవం

మల్యాల/ప్రభాతవార్త



మల్యాల మండలం కొండగట్టు ప్రాంతానికి చెందిన గంగోత్రి (21) అనే మహిళ శనివారం తెల్లవారుజామ పురిటి నొప్పులతో బాధపడుతుండగా , వారి కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా, మల్యాల 108 అంబులెన్స్ వెంటనే ఆమె ఇంటికి చేరుకొని ఆమెను జగిత్యాల ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే అంబులెన్స్ లో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది, అంబులెన్స్ సిబ్బంది ఈ ఎం ,టి కరుణాకర్, పైలట్ శ్రీనివాస్ లు సహకరించగా, ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు,

## కొండగట్టు అంజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

మల్యాల/ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దర్శనానికి శనివారం పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో కొండగట్టు దిగువ కొండపైన భక్తులు, వాహనాలతో రద్దీ పెరిగింది, ఉమ్మడి వరంగల్ కరీంనగర్ ఆదిలాబాద్, హైదరాబాదు నుండి కూడా శ్రీ స్వామి వారి దర్శనానికి తరలివచారు, సంక్రాంతి సెలవులు తోపాటు స్వామి వారికి శ్రేష్టమైన శని వారం కలిసి రావడంతో కొండగట్టుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు, అంజన్న దర్శనానికి సుమారు గంటకు పైగానే సమయం పట్టింది, ఘాట్రో డ్ జయంతి రోడ్ లో వందల సంఖ్యలో వాహనాలు రోడ్డుపైన నిలిచాయి, కాగా భక్తులు శ్రీ స్వామి వారి దర్శనం తో పాటు బీదల స్వామివారిని కూడా దర్శించుకున్నారు, అంతేకాకుండా ప్రత్యేక దర్శనాలు లడ్డు ప్రసాద్ అకౌంటర్లకు వద్ద కూడా భక్తుల తో క్యూ లైన్లు నిండిపోయాయి,ఇదిలా ఉండగా ఉదయం నుండి మధ్యాహ్నం తిరిగి సాయంత్రం కొండగట్టుకు వచ్చిన భక్తుల వాహనాలతో కరీంనగర్ జగిత్యాల మార్గం రద్దీగా మారింది,

## మల్యాలలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ

మల్యాల/ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలో శనివారం సీఎం కప్ టార్చ్ ర్యాలీ నిర్వహించారు, ర్యాలీలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన విద్యార్థుల పాల్గొన్నారు, ఈ సందర్భంగా విద్యార్థులు, యువకులు క్రీడలకు ఆసక్తి పెంచుకోవాలని , క్రీడల పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు, ఎం ఈ ఓ విజయసింహారావు, సర్పంచ్ బొట్ల జయ ప్రసాద్, ఉప సర్పంచ్ కటకం వినయ్, తదితరులు పాల్గొన్నారు,




## మిమిక్రీ డాక్టర్ గంధం నరేష్ బాబుకు వివేకానంద అవార్డు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి మిమిక్రీ ఆర్టిస్ట్ డాక్టర్ గంధం నరేష్ బాబుకు స్వామి వివేకానంద ఐకాన్ అవార్డును ప్రధానం చేశారు. ఈ మేరకు కరీంనగర్ లోని కళాభారతి లో శ్రీలంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈ అవార్డును ప్రజ్ఞా వికాస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు నిర్వాహకులు ఈ అవార్డును అందజేశారు డాక్టర్ గంధం నరేష్ గత కొన్ని సంవత్సరాలుగా పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు దీంతోపాటు మిమిక్రీ రంగంలో ఎందరినో నవ్విస్తూ ఎన్నో ప్రదర్శనలు అందజేశారు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన ఈ ప్రదర్శనలు పలువురు మనలను పొందాయి ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహనాచార్యులు ప్రత్యేకంగా అభినందించారు అనంతరం ఆశీర్వచనాలను అందజేశారు

## విద్యతోపాటుయువత క్రీడలలో రాణించాలి

మల్యాల /ప్రభాతవార్త



యువ త విద్యతో ఉన్నత స్థాయికి ఎదగడమే కాకుండా , క్రీడారంగంలో కూడా రాణించాలని పోతారం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంటే అరుణ్ కుమార్ అన్నారు, మల్యాల మండలం పోతారం గ్రామంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రోత్సాహంతో గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా మాట్లాడారు, ఈ సందర్భంగా, క్రికెట్ మ్యాచ్ లో మొదటి బహుమతి గుడిదెల నరహరి టీం, రెండవ బహుమతి గజ్జల శశి టీం లకు కంటే అమిత్ కుమార్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు, కార్యక్రమంలో యువకులతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు పాల్గొన్నారు

## ప్రజా కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి**

**రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త,




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన ప్రజా, కార్మిక, రైతు, కూలీ వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. చొప్పదండి పట్టణంలోనిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ వద్ద సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పు నూటి శ్రీనివాస్ జెండా ఊపి ప్రచార జాతర ప్రారంభించారు.ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ సర్కార్ పాలనలో ప్రజా వ్యతిరేక రైతు కార్మిక వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ సమస్యల్ని పరిష్కరించాల్సింది పోయి కొత్త సమస్యలను తీసుకువస్తున్నారన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో పేదల కడుపు కొట్టే విబిజి రామ్ జి అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. పాత చట్టాన్ని మహాత్మా గాంధీ పేరును తొలగించడమే ప్రధాన ఉద్దేశంతో పలకడానికి వీలు లేనటువంటి హిందీ ఇంగ్లీష్ పదాలతో కూడిన వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారు .ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కొరకు ఈ పథకంలో 100 రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని ప్రజలను నమ్మించడం కోసం 125 రోజులకు పెంచారూ. కానీ రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు 200 రోజుల పని దినాలు కల్పించాలని చాలా సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారు. 125 రోజుల పని నోటిఫైడ్ ఏరియాలకు మాత్రమే వర్తిస్తుంది . అని తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పునూటి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కవ్వంపల్లి అజయ్, వడ్ల రాజు, సిఐటియు జిల్లా కోశాధికారి జి రాజేశం, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూనూతుల జనార్ధన్ రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జనగాం రాజమల్లు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నాగభూషణం, మండల కన్వీనర్ కుమార్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు నూనె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ చైర్మన్ పీఠం బిసి జనరల్‌కే

- వార్డుల వారిగా రిజర్వేషన్లు ఖరారు
- మొదలైన మున్సిపల్ ఎన్నికల హడావుడి

**వేములవాడ, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్లను ఎన్నికల కమిషన్ ఎట్టకేళకు శనివారం ఖరారు చేసింది. వార్డుల వారీగా రిజర్వేషన్లను ప్రకటించింది. వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ పీఠాన్ని బిసి జనరల్‌కు కేటాయించారు. దీంతో వేములవాడలో మున్సిపల్ ఎన్నికల హడావుడి మొదలైంది. మొన్నటి వరకు ఎన్నికల్లో పోటీ చేద్దామని ఆశతో ఉన్న ఆశావాహులకు కలిసిరాని రిజర్వేషన్లతో కంగుతిన్నారు. మున్సిపల్ చైర్మన్‌గా 1, 8, 11, 15, 16, 21, 23, 24, 27 వార్డుల నుంచే గెలిచిన అభ్యర్థులు అయ్యే అవకాశం ఉంది. మొత్తం 28 వార్డులకు గాను 50శాతం మహిళలకు కేటాయించగా, 14 వార్డులలలో మహిళలు పోటీ చేయనున్నారు. రిజర్వేషన్లు పార్టీలకు కలిసి రాకుండాద బలమైన అభ్యర్థుల కోసం వేట మొదలు పెట్టారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో ఎన్నికల హడావుడి జోరందుకుంది. వార్డుల వారీగా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి.

**మొత్తం 28 వార్డులు:**



1వ వార్డు: బిసి మహిళ2వ వార్డు: జనరల్ మహిళ,3వ వార్డు: ఎస్సీ మహిళ,4వ వార్డు: జనరల్, 5వ వార్డు: జనరల్ మహిళ,6వ వార్డు: జనరల్, 7వ వార్డు: జనరల్,8వ వార్డు: బిసి జనరల్,9వ వార్డు: జనరల్ మహిళ,10వ వార్డు: జనరల్ మహిళ,11వ వార్డు: బిసి మహిళ, 12వ వార్డు: ఎస్టీ జనరల్,13వ వార్డు: ఎస్సీ మహిళ, 14వ వార్డు: జనరల్,15వ వార్డు: బిసి జనరల్,16వ వార్డు: బిసి జనరల్ ,17వ వార్డు: ఎస్సీ జనరల్,18వ వార్డు: జనరల్, 19వ వార్డు: జనరల్ మహిళ, 20వ వార్డు: ఎస్సీ జనరల్,21వ వార్డు: బిసి జనరల్,22వ వార్డు: జనరల్ మహిళ,23వ వార్డు: బిసి మహిళ, 24వ వార్డు: బిసి జనరల్, 25వ వార్డు: జనరల్,26వ వార్డు: జనరల్ మహిళ,27వ వార్డు: బిసి మహిళ,28వ వార్డు: జనరల్ మహిళగా ప్రకటించారు.

# ప్రజా ప్రభుత్వంలో నాణ్యతమైన విద్యుత్ సరఫరా

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వేములవాడ, ప్రభాతవార్త:**

ప్రజా ప్రభుత్వంలో గృహ వినియోగం, రైతుల కోసం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం ఉప ముఖ్యమంత్రిభట్టి విక్రమార్క గృహజ్యోతిలో భాగంగా విద్యుత్ సంస్కరణలపై సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతులను విప్‌కు అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గృహ జ్యోతి పథకం ద్వారా పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ప్రతి రైతుకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్క విద్యుత్ వినియోగదారునికి విశ్వసనీయతను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం పలు వినూత్న



కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు. వేములవాడ నియోజక వర్గ వ్యాప్తంగా సుమారు 13 సబ్ స్టేషన్లు మంజూరు చేయడం జరిగిందని, నియోజక వర్గంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.

# నేడే మాఘ అమావాస్య జాతర

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త;**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన కోనరావుపేట మండలం మామిడిపల్లి శ్రీ సీతారామ స్వామి ఆలయంలో ఆదివారం జరిగే మాఘ అమావాస్య జాతరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం మంచినీటి వసతి, టెంట్లు, అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగనీయకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాలతో పాటు, ఇతర జిల్లాల నుండి వేల సంఖ్య భక్తులు తరలిరానున్నారు. వేములవాడ నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. మామిడిపల్లి మాఘ అమావాస్య జాతరకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరుకానున్నట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. అలాగే కోనరావుపేట మండలంలోని నాగారం శ్రీ కోదండ రామస్వామి ఆలయం తో పాటు, ధర్మారంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాఘ అమావాస్య జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ,నాయకులు తెలిపారు.

## ఆర్మీ జాబ్ సాధించిన యువకునికి సన్మానం

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త;**



మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన పంబ పవన్ ఆర్మీ ఐటీబీపీ డిపార్ట్మెంట్‌లో ఉద్యోగం సాధించాడు.ఈ సందర్భంగా సర్పంచ్ యాస్మిన్ పాషా పవన్‌ను అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత పవన్ ను ఆదర్శంగా తీసుకొని దేశ సేవలో భాగం కావాలన్నారు. పవన్ ఆర్మీలో ఉన్నత స్థాయికి ఎదిగి గ్రామానికి గొప్ప పేరుతీసుకురావాలన్నారు. గ్రామానికి చెందిన యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, యూసఫ్,దయాకర్,నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్

**చందుర్తి ప్రభాతవార్త:**



చందుర్తి మండలంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వ స్థలాలను రాజన్న సిరిసిల్ల జిల్లాఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. మండలంలో మూడపల్లి, గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి, చందుర్తిలో వేర్ హౌస్ గోదాం నిర్మాణం కోసం రెవెన్యూ అధికారులతో కలిసి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్థలాలు పరిశీలించారు. ఆయా గ్రామాల్లో స్థలాలకు సంబంధించిన నక్షాలు పరిశీలించారు, స్థలాలకు సంబంధించి వివరాలను అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధా భాయి జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ భూపతి సర్పంచులు పులి సత్యం గౌడ్, చిలుక మల్లేశ్వరి అంజిబాబు, ఎంపీఓ ప్రదీప్, ఆర్ ఐ లు శ్రీనివాస్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## వేములవాడలో మాస శివరాత్రి వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో మాస శివరాత్రి సందర్భంగా శనివారం ఉదయం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు మహాన్యాస పూర్వకంగా ఏకాదశి రుద్రాభిషేకాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. స్వామివారి మహా మండపంలో సాయంకాలం మహా లింగార్చన పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు, వేద పండితులు, ఆలయ అర్చకులు కలిసి 365 జ్యోతులను వెలిగించి, మహాలింగార్చనను భక్తి పారవశ్యంతో నిర్వహించారు.

వేములవాడ వార్త

## నేడు జోగాపూర్‌లో సీతారాముల స్వామి జాతర

ఉత్సవాలకు ముస్తాబైన స్వామివారు

**చందుర్తి ప్రభాతవార్త:**



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ సీతారాముల స్వామి జాతర ఆదివారం ఘనంగా జరగనుంది, ప్రతి సంవత్సరం మాఘమామాస్య రోజున స్వామి వారి జాతరను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.ఆదివారం రోజున స్వామివారికి అభిషేకాలు, పట్టు వస్త్రాల సమర్పణ, జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు, జాతర సందర్భంగా ఆలయాన్ని రంగులు, విద్యుత్ దీపాలతో ముస్థాబు చేశారు, జాతరకు వచ్చే భక్తులకు ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చలువ పందిళ్ళు, మంచినీటి సౌకర్యాన్ని, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు జాతరకు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

## బిజెపి విజయ సంకల్ప సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి

**చందుర్తి ప్రభాతవార్త:**



హైదరాబాద్ లో క్లాసిక్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల విజయ సంకల్ప సమావేశంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ పాల్గొన్న సమావేశంలో బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ శుక్రవారం హాజరయ్యారు, సిరికొండ శ్రీనివాస్ కు వేములవాడ మున్సిపాలిటీ ఎన్నికల బాధ్యతలు పార్టీ అప్పగించడంతో వేములవాడ మున్సిపాలిటీలో బిజెపి పార్టీ చేపట్టబోయే అంశాలపై జరిగిన కీలక సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి తో సిరికొండ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ మున్సిపాలిటీలో బిజెపి పార్టీ జెండా ఎగరవేసే లక్ష్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్, నియోజకవర్గ ఇన్చార్జి చెన్నమనేని వికాస్ రావు సహకారంతో ముందుకు సాగుతామన్నారు.

## దసరా నాయక్ తండా రోడ్డును పరిశీలించిన ఏఈ

**రుద్రంగి ప్రభాత వార్త:**

రుద్రంగి మండల పరిధిలోని దసరా నాయక్ తండాకు సిసి అప్రోచ్ రోడ్డు హైలెవల్ వంతెన నిర్మాణం కోసం ఇటీవల రూ. 2కోట్ల 50 లక్షల ట్రైబల్ వెల్ఫేర్ నిధులు మంజూరు కాగా అట్టి రోడ్డును శనివారం ఏఈ శ్రీరాముల మాధూరి పరిశీలించారు. అనంతరం ఆమే మాట్లాడుతూ.. హైలెవల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్మాణం త్వరలోనే ప్రారంభమవుతుందని తెలిపారు. ఏఈ వెంట వ్యవసాయ మార్కెట్ కమిటి చెర్మెన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, వార్డు సభ్యుడు సత్యనాయక్, నాయకులు గడ్డం శ్రీనివాస్ ఉన్నారు.



# మున్సిపల్ రిజర్వేషన్ల ప్రకటనతో ఒక్కసారి వేడెక్కిన మంథని రాజకీయం

మంథని ప్రభాతవార్త;



రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల రిజర్వే షన్లను ప్రకటించడంతో మంథని మున్సిపాలిటీలో ఒక్కసారిగా ఎన్నికల వాతావరణం వేడెక్కింది. 13 వార్డులో గాను రిజర్వేషన్ల వారీగా ప్రకటించగా మున్సి పల్ చైర్మన్ పదవి బీసీ జనరల్‌కు కేటాయించారు. రిజర్వేషన్లు ప్రకటనలతో ఒకసారిగా ఆయా వార్డుల్లో పోటీ చేసే భక్తులు బయటకు వచ్చి తాము పోటీలో ఉంటున్నామని మద్దతు ప్రకటించాలని సోషల్ మీడియా మీడియా వేదికగా ప్రచారం చేసుకుంటున్నారు. మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ జనరల్‌కు కేటాయించడంతో ఓసి అభ్యర్థులు నిరాశతో నిండిపోయారు. చాలామంది ఆశావహులు మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకోవాలని ఎన్నో ఏండ్ల నుండి కలలు కంటున్నా వారికి మున్సిపల్ రిజర్వేషన్ల ప్రభావంతో నిరాశ ఎదురయింది. మంథని మున్సిపల్ లో 13 స్థానాలను 7 స్థానాలు జనరల్ కు కేటాయించగా, మూడు స్థానాలు బీసీకి కేటాయించారు. మున్సిపల్ చైర్మన్ పదవి జనరల్ కు కేటాయిస్తే జనరల్ స్థానంలో చైర్మన్ గా బరిలో ఉండే అభ్యర్థులు పోటీలో ఉండే అవకాశం ఉండేది. ప్రస్తుతం చైర్మన్ పదవి బీసీ కి కేటాయించడంతో కేవలం మున్సిపల్ కౌన్సిలర్ గా ఉండటం ఇష్టం లేక పోటీ చేయకుండా పోయే అవకాశం కూడా కనిపిస్తుంది. దీంతో జనరల్ స్థానంలో బీసీలు మున్సిపల్ చైర్మన్ గా ఉండే ఆశావహులు పోటీ చేసే అవకాశం ఉంది. మున్సిపల్ చైర్మన్ బరిలో కాంగ్రెస్ పార్టీ నుండి మంత్రి శ్రీధర్ బాబుకు అత్యంత సన్నిహితునీ గా ఉన్న ఒడ్నాల శ్రీనివాస్ పేరు ప్రధానంగా వినవస్తుంది. ఏది ఏమైనా మున్సిపల్ పోరుకు అంతా సిద్ధం కావడంతో ఒక్కసారిగా మంథని ప్రాంతం లో ఎన్నికల వేడి రాజుకుంది.

# ఆశావాహుల ప్రచారంతో హోరెత్తుతున్న సోషల్ మీడియా

## పోటీకి ముందుకు వస్తున్న యువత

మంథని ప్రభాతవార్త;

మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ల ప్రకటనలతో ఒక్కసారిగా మంథని పట్టణంలో కౌన్సిలర్ గా పోటీ చేసే ఆశావహులు సోషల్ మీడియాను వేదికగా చేసుకుని ప్రచారాన్ని మొదలుపెట్టారు. తాము ఫలానా వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నాను తనకు మద్దతు ప్రకటించాలని కోరుతూ చాలామంది ఆశావహులు రిజర్వేషన్లు ప్రకటన వెలువడిన వెంటనే ప్రచారాన్ని మొదలు పెట్టారు. 13 వార్డుల్లో ఆశావాలు ప్రచారాన్ని ప్రారంభించారు. ముఖ్యంగా యువత ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తి కనపరుస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీ ఆర్ ఎస్ పార్టీ నుండి టికెట్టు ఆశిస్తూనే ఇట్టి పరిస్థితుల్లో తాము ఎన్నికల వారిలో ఉంటామని ప్రకటించు కుంటున్నారు. వీరిలో పలువురు జర్నలిస్టులు సైతం ఎన్నికల బరిలో ఉండటానికి ఆసక్తి కనపరుస్తున్నారు. 6వ వార్డు నుండి మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ సతీమణి పద్మజను పోటీలో దింపు దింపునున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. అదేవిధంగా ఒకటవ వార్డు నుండి జర్నలిస్ట్ గంధం అంజిబాబు పోటీలో ఉండేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. పదో వార్డ్ నుండి కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకుడు పార్వతి కిరణ్ పోటీలో ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆశిస్తు పార్టీ నుండి టికెట్టు వచ్చిన రాకపోయినా తాను పోటీలో ఉంటున్నట్టు ప్రకటించారు. 6వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోతరవేణి క్రాంతి కుమార్ తన సతీమణి శ్రీలత ను ఎన్నికల బరిలో నిలుపుతున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు. 7వ వార్డు నుండి మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సత్యనారాయణ సతీమణి విజేత పోటీలో ఉంటున్నట్లుగా ప్రచారం సోషల్ మీడియా ద్వారా చేసుకుంటున్నారు,11 లేదా 10 వ వార్డు నుండి యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కం రంజిత్ పోటీ చేయడానికి రంగ సిద్ధం చేసుకుంటున్నాడు. 13 వార్డు నుండి మంథని సాయి చరణ్ (టీంకు) బరిలో ఉండటానికి సిద్ధమయ్యారు. 12 వ వార్డు నుండి మెడగొని శ్రీనివాస్ గౌడ్ తన సతీమణి సంధ్య ను పోటీలో ఉంచడానికి సిద్ధంగా ఉన్నామంటూ ప్రచారం చేసుకుంటున్నారు. 13 వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ నుండి ఎల్లంకి వంశీ పోటీ చేస్తున్నట్లుగా ప్రకటించుకున్నారు. ఇదే వార్డు నుండి లేదా 3 వ వార్డు జనరల్ స్థానం నుంచి పాకశాస్త్ర ప్రావీన్యుడు మంథని రాహుల్ పోటీ కి సై అంటున్నారు. వీరితో పాటు పలు వార్డుల్లో పోటీకి యువత ఉత్సాహం చూపిస్తూ ముందుకు వస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఆశావుల సంఖ్య ఇంకా ఎక్కువ సంఖ్యలో పెరిగి అవకాశం ఉంది. ప్రధాన పార్టీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థుల సైతం మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి ఎక్కువమంది ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# నేషనల్ హైవే పనుల్లో రైతుల పంట పొలాలకు నష్టం జరగకుండా చూడాలి

### -సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త:



నేషనల్ హైవే పనుల్లో ఓడేడు గ్రామ రైతులకు, గ్రామస్తులకు, పంట పొలాలకు సంబంధించి నష్టం జరగకుండా చూడాలని నేషనల్ హైవే అధికారులను గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి శనివారం కోరారు. ఓడేడు గ్రామ సమీపంలో చేపడుతున్న నేషనల్ హైవే పనుల్లో భాగంగా దూలంచ చెరువు భాగంలో చేపడుతున్న హైవే పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ చెరువు నీటి ప్రవాహం రైతుల పంట పొలాలకు వెళ్లే విధంగా చూడాలని కోరారు. మానేరు ఉధృతంగా ప్రవహించినప్పుడు రైతు పంట పొలాలు ముంపునకు గురయ్యి నష్టపోయే ప్రమాదం ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జాతీయ రహదారి పనుల నిమిత్తం భారీ వాహనాల రాకపోకలతో స్థానికంగా ఉన్న రోడ్డు ధ్వంసం అవుతుందని, దీని వల్ల రైతులకు ఇబ్బంది కలుగుతుందని, వెంటనే రోడ్డుకు మట్టి పోసి చదును చేయాలని కోరారు. ఈ సందర్భంగా హైవే అధికారులు సానుకూలంగా స్పందించి సమస్య లేకుండా చూస్తామని చెప్పారని సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, రైతులున్నారు.

# విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

ముత్తారం, ప్రభాతవార్త:



అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ముత్తారంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎస్ఐ ఎన్.రవికుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై శనివారం వ్యాస రచన పోటీలను నిర్వహించారు. చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కల్పిస్తూ భవిష్యత్‌లో వారు పాటించేలా ఇలాంటి కార్యక్రమాలు దోహద పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ విడుదల

ముత్తారం, ప్రభాతవార్త:

2026–27 విద్యా సంవత్సరానికి గాను మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ విడుదలైనట్లు ముత్తారం మండలంలో దరియాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కే.సంతోష్ కుమార్ తెలిపారు. 6, 7, 10వ తరగతులలో సీట్ల భర్తీ కోసం ఈ ప్రవేశ పరీక్ష చేపడుతారని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 19న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 6వ తరగతి పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7వ నుండి 10వ తరగతుల పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మరిన్ని వివరాలకు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు.




# అడవీ శ్రీరాంపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా దేశిని రాజేశం



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షునిగా దేశిని రాజేశం ఎన్నికయ్యారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అడవీ శ్రీరాంపూర్ గ్రామ నూతన అధ్యక్షునిగా దేశిని రాజేశంను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దేశిని రాజేశంను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ (చెర్మన్ మద్దెల రాజయ్య, కాంగ్రెస్ ముత్తారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజీదు పాషా, గ్రామ సర్పంచ్ అన్నపూర్ణ ఉపేందర్, ఉప సర్పంచ్ అనవేనా హరిత తిరుపతి, వార్డు సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు సన్మానించి, అభినందనలు తెలిపారు. తనను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సహకరించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకు, కాంగ్రెస్ నాయకులకు ఈ సందర్భంగా దేశిని రాజేశం కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో ఇటీవల మరణించిన సీపల్లి మొగిలయ్య చారి, బందారపు సారక్క కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, బిఆర్ఎస్ నాయకులు నాంసాని సమ్మయ్య, రాజు తదితరులున్నారు.

# మంథని మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ ఖరారు

### -బీసీ జనరల్‌గా మున్సిపల్ చైర్మన్

మంథని ప్రభాతవార్త;

త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు చైర్మన్ తో పాటు వాడు రిజర్వేషన్ ను ఎన్నికల సంఘం శనివారం ప్రకటించింది. మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ జనరల్ కు కేటాయించారు. 13 వార్డులకు గాను 1 వ వార్డు ఎస్టి జనరల్ ,2 వార్డు ఎస్సీ జనరల్ , 3 వ వార్డు జనరల్, 4 వ వార్డు ఎస్సీ మహిళ, 5వ వార్డు జనరల్ , 6 వ వార్డు జనరల్ మహిళ, 7 వ వార్డు జనరల్ మహిళ, 8 వ వార్డు జనరల్ మహిళ, 9 వ వార్డు జనరల్ మహిళ, 10 వ వార్డు బీసీ జనరల్, 11 వ వార్డు బీసీ జనరల్ , 12 వ వార్డు బీసీ మహిళా, 13వ వార్డు జనరల్ కు కేటాయించారు.

# బుగ్గారం వివిఎఫ్ఎల్‌సి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

బుగ్గారం ప్రభాతవార్త:
ఆర్బిఐ వారి సహకారంతో విడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బుగ్గారం సీఎఫ్ఎల్ సెంటర్ వారిచే జగిత్యాల జిల్లా, బుగ్గారం మండలంలో ,గోపులాపూర్ గ్రామంలో వివిఎఫ్ఎల్ సి ఆర్థిక అక్షరాస్యత పై కౌన్సిలర్ మిల్కూరి యమున ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా బుగ్గారం విడ్స్ సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ యమునా పొదుపు యొక్క ఆవశ్యకత, బ్యాంకుఖాతాల రకాలు, డిపాజిట్స్ రకాలు, ఆదాయం. ఖర్చులు, బడ్జెట్ కేటాయింపు, ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, సేవింగ్స్ స్కీంలు,పిఎంఎస్బివై, పిఎజెబివై,అలాగే అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, ఆర్బిఐ డి ఇ ఏ ఫౌండ్ క్లెయిమ్ చేయని డిపాజిట్ ఖాతాల గురించి మరియు అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజులకు, లింకులకు ఎవరూ స్పందించవద్దని, వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోవద్దని అలాగే ఒకవేళ సైబర్ మోసాల వల్ల డబ్బులు కోల్పోయినట్లు ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని కోరారు. సహజ మరణం మరియు ప్రమాదవశాత్తు



మరణం సంభవిస్తే ఆ కుటుంబ సభ్యులైన నామినీకి భారత ప్రభుత్వం నమోదు చేయించుకోబడిన బ్యాంక్ ఖాతాలో రెండు లక్షల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, అవయవం కోల్పోయిన సందర్భం ఉన్నట్లయితే ఒక లక్ష రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ క్రిష్ణ , రాజు కుమార్, టి జి బి బి సి వసంత , ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు ,సర్పంచ్ బిరుపూరి తిరుపతి ,ఉప సర్పంచ్ గైని సురేందర్ , వార్డు సభ్యులు వేణు,శేఖర్, తిరుపతి, గ్రామస్తులు,యువత పాల్గొన్నారు.

## ఐతుపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ఐతుపల్లి గ్రామంలో పశు సంవర్ధ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, గ్రామ సర్పంచ్ మేకల అంజమ్మ మల్లయ్య శనివారం ప్రారంభించారు. ఉచిత పశు వైద్య శిబిరంలో పశువులకు చికిత్స చేశారు. పశు వైద్యాధికారి హేమలత మాట్లాడుతూ పాడి రైతులు పశు సంతతిని పెంచుకోవడం కోసం పశువులకు గర్భ కోసం వ్యాధి చికిత్స చేయించాలన్నారు. జగిత్యాల జిల్లా పశు గణనాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ నర్సయ్య మాట్లాడుతూ శీతాకాలంలో పశువులు ఎదకు వస్తాయని, ఎదుకు రాని పశువులకు గర్భకోశ చికిత్స చేయించుకోవాలని ,డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలన్నారు. పశువులకు కృత్రిమ గర్భ ధారణ వలన మేలు జాతి దూడలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది మతిన్, వినీత్, గోపాల మిత్రులు జానీ పాషా, శంకరయ్య, తిరుపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివి నావికాదళంలో ఉద్యోగం సాధించి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



దేశానికి సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో ఒకవైపు విద్యను అభ్యసిస్తూనే పట్టుదలతో చదివి నావికా దళ్ళ లో ఉద్యోగం సాధించి సత్తా చాటిన గొల్లపల్లి మండలంలోని చందోలి గ్రామానికి చెందిన అంకతి నవీన్. కరీంనగర్లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసిస్తూనే దేశానికి సేవ చేయాలనే తపనతో ఎన్సిసి లో చేరాడు. గత సంవత్సరం నవంబర్ లో భారత నావికా దళానికి సంబంధించిన ఎస్ ఎస్ ఆర్ సీనియర్ సెకండరీ రిక్రూట్ పరీక్షలు రాసి శారీరక సామర్థ్య పరీక్షలు పూర్తి చేసుకున్నాడు. శుక్రవారం వెలువడిన ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యాడు. తల్లిదండ్రులు అంకతి తిరుపతి సమత లు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంటారు.కొడుకు నావికాదలానికి ఎంపికవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. చిన్ననాటి నుండి దేశ సేవ చేయాలన్న సంకల్పంతోనే చదువుకుంటూ పరీక్షలు రాశాడని వ్యవసాయ పనులలో సైతం చేదోడుగా ఉంటూ ఉద్యోగం సాధించడం పట్ల సంతోషంగా ఉందనీ . నవీన్ కు ఉద్యోగం రావడం పట్ల గ్రామస్తులు వ్యక్తం చేశారు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. యువత నవీన్ ను ఆదర్శంగా తీసుకోవాలనీ కష్టపడితే సాధించలేనిది అంటూ ఉండదని ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు అన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ

వేములవాడ, ప్రభాతవార్త:
వేములవాడ అర్బన్ మండల పరిధిలోని అర్హులైన 59మందికి, పట్టణ పరిధిలోని అర్హులైన 42 మందికి కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు మంజూరు అయ్యాయి. వేములవాడలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చెక్కులను లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ తో పాటు వార్డుల రిజర్వేషన్ల ఖరారు

చైర్మన్ పీఠం జనరల్ మహిళ కు కేటాయింపు

**ధర్మపురి, ప్రభాతవార్త.** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా, జగిత్యాల జిల్లా,ధర్మపురి మున్సిపల్ కు సంబంధించి చైర్మన్ తో పాటు, 15 వార్డులకు రిజర్వేషన్లు ఖరారు అయినాయి. మున్సిపల్ చైర్ పర్సన్ స్థానాన్ని జనరల్ మహిళా కేటగిరీగా రిజర్వ్ చేయగా,.ధర్మపురి 1వ వార్డు ఓసీ జనరల్,2వ వార్డు ఓసీ మహిళ, 3వ వార్డు జనరల్,4వ వార్డు బీసీ జనరల్, 5వ వార్డు బీసీ మహిళా 6వ వార్డు జనరల్,7వ వార్డు ఎస్టీ జనరల్, 8వ వార్డు ఎస్సీ మహిళ, 9వ వార్డు ఓసీ మహిళ, 10వ వార్డు బీసీ జనరల్, 11వ వార్డు ఓసీ మహిళ, 12వ వార్డు ఓసీ మహిళ,13వ వార్డు ఓసీ జనరల్, 14వ వార్డు బీసీ మహిళా, 15వ వార్డు ఓసీ జనరల్ గా కేటాయిస్తూ, ఉత్తర్వులు జారీచేశారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో ధర్మపురి పట్టణంలో రాజకీయం వేడెక్కింది. అటు కాంగ్రెస్ పార్టీ, ఇటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయా వార్డులలో ఎవరిని పోటీలో ఉంచాలని లెక్కలు వేస్తూ, మంతనాలు జరుపుతున్నారు. అలాగే బిజెపి నాయకులు సైతం తమ అభ్యర్థులను పోటీలో ఉంచాలని సమావేశాలు జరుపుతున్నారు.

## చెరువు కట్టపై ముళ్ళపొదలు తొలగింపు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలం లోని అబ్బాపూర్లో చెరువు కట్ట పై ఉన్న ముళ్లపొదలను తొలగించిన గ్రామ పంచాయతీ పాలకవర్గం. గత కొంతకాలంగా చెరువు కట్టపై ముళ్లపొదలు పెరిగి రైతులు పొలాల వద్దకు వెళ్ళటానికి పశువులు, గొర్లు మేకలు మేతమేయడానికి వెళ్లే దారి లేక ఇబ్బంది పడుతుండటంతోసమస్యను రైతులు గ్రామపంచాయతీ పాలకవర్గం దృష్టికి తీసుకురావడంతో స్పందించిన పాలకవర్గం శనివారం రోజున జెసిబి సాయంతో చెరువు కట్ట నుండి అలిశ గుట్ట వరకు కట్టపై ఉన్న ముళ్లపదలను తొలగించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముళ్ళ పొదలు తొలగించడం ప్రారంభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల సౌందర్య సురేష్, ఉప సర్పంచ్ చెవుల తిరుపతి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్,రైతులు పాల్గొన్నారు.

## నేత్రదాత సంస్మరణ సభ

**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:** పోతనకాలనీకి చెందిన ఓసిపి 3 ఉద్యోగి వంగ భద్రయ్య ఇటీవల మరణించగా అతని నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. శనివారం నేత్రదాత సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు వెల్డి అనంత రాములు అధ్యక్షతన నిర్వహించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సిహెచ్.లింగమూర్తి నేత్రదానంపై అవగాహన కల్పించి, నేత్రదాత కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కె.కుమారస్వామి, పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల సత్యనారాయణ, బొల్లు రమేష్, రాజ మహేందర్ రెడ్డి తదితరులున్నారు.

# ధర్మపురి వార్త

## సిఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ

పెగడపల్లి, ప్రభాతవార్త:




మండల కేంద్రంలో శనివారం సీఎం కప్పు క్రీడా జ్యోతి ర్యాలీ నిర్వహించారు. జెడ్పి పాఠశాల నుండి గ్రామపంచాయతీ వరకు ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఎస్సై కిరణ్ కుమార్, విద్యాధికారి సులోచన, సర్పంచ్ ఒరగల అరుణ శ్రీనివాస్, ఉప సర్పంచ్ బత్తుల ప్రదీప్, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ ,కళ్యాణ్, నవీన్, నవత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

పెగడపల్లి, ప్రభాతవార్త:



జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం క్యాలెండర్ ను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కార్యదర్శులు గ్రామల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపి ఓ శశి కుమార్ రెడ్డి, మండల కార్యద ర్శులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన సదస్సు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ఏడుమోతలపల్లి గ్రామంలో శనివారం ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాద నివారణకై ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ మాట్లాడవద్దని, మోటార్ సైకిల్ పై ప్రయాణం చేస్తున్నప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, ప్రయాణం చేస్తున్నప్పుడు ప్రమాదిక సూచికలు గమనించాలని, అతివేగంగా ప్రయాణించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాక శ్రీవాణి సుధాకర్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ నగావత్ దివ్య, ఎనగంటి శిరీష, పెంజర్ల మల్లేశ్వరి, నగావత్ లక్ష్మణ్ నాయక్, చిలవేరి వనిత , అల్ ఇండియా బంజారా సేవా సంఘ్ యువజన జగిత్యాల్ జిల్లా అధ్యక్షులు నగావత్ జీవన్ నాయక్ , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# లాటరీ ద్వారా మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డు/డివిజన్ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మున్సిపల్ వార్డు, డివిజన్‌లను రిజర్వేషన్ వారీగా కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 124 వార్డులలో 50 శాతం మహిళలకు కేటాయిస్తున్నట్లు, వీటిని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా పద్ధతిలో ఖరారు చేశామని అన్నారు. పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల వార్డు సంఖ్య లో మార్పులు లేకపోవడంతో గత ఎన్నికల మాదిరిగానే ఎస్సి, ఎస్టీ, బీసీ లకు సీట్లను రిజర్వు చేశామని , రామగుండం పరిధిలో వార్డుల సంఖ్య 50 నుంచి 60 కు పెరగడంతో ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సి, ఎస్టీ సీట్లు, బీసి సీట్లను బీసీ డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా కేటాయింపులు చేపట్టామని అన్నారు. పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల పరిధిలో రోటేషన్ పద్దతిలో రిజర్వేషన్



వార్డుల కేటాయింపు ఉంటుందని, రామగుండం పరిధిలో వార్డుల సంఖ్య పెరిగినందున రిజర్వేషన్ సీట్లు పునరావృతం అయ్యే అవకాశం ఉండవచ్చని అన్నారు. ఎస్సీలకు రామగుండంలో 13, పెద్దపల్లిలో 4, మంథని లో 2, సుల్తానాబాద్ లో 2, ఎస్టీలకు రామగుండంలో 1, పెద్దపల్లిలో 1, మంథనిలో 1, సుల్తానాబాద్‌లో 1, బీసీలకు రామగుండంలో 16, పెద్దపల్లిలో 13, మంథనిలో 3, సుల్తానాబాద్‌లో 4 స్థానాలు రిజర్వ్ అయ్యాయని అన్నారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లక్కీ డ్రా ద్వారా మహిళలకు వార్డుల కేటాయింపు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ, మున్సిపల్ కమిషనర్లు, వెంకటేష్, రమేష్, మనోహర్ సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# అభివృద్ధే లక్ష్యం.. ప్రజలకు అండగా ఉంటా

**-రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్**

**-రూ. 20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. శనివారం నగరపాలక సంస్థ పరిధిలో సుమారు రూ. 20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఎయిట్ ఇన్‌క్లైన్ కాలనీలో రూ. 30 లక్షలతో డైలీ మార్కెట్, గోదావరిఖనిలో రూ. 50 లక్షలతో వీధుల పేర్ల సూచిక బోర్డులను ఆయన ప్రారంభించారు.అనంతరం మజీద్ కార్నర్ వద్ద జరిగిన బహిరంగ సభలో



ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విమర్శలకు పనులతోనే సమాధానం చెబుతానని స్పష్టం చేశారు. ఆధ్యాత్మిక అభివృద్ధిలో భాగంగా రూ. 12 కోట్లతో 108 అడుగుల భారీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, రూ. 6 కోట్లతో సమ్మక్కసారలమ్మ జాతర ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం రూ. 7.5 కోట్ల నిధులతో కమ్యూనిటీ హాళ్లు, స్మశాన వాటికల ఆధునీకరణ చేపడుతున్నట్లు వెల్లడించారు. రూ. 150 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి, రూ. 230 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాల నిర్మాణం ద్వారా విద్య, వైద్య రంగాలకు పునర్వైభవం తెస్తామని భరోసా ఇచ్చారు. రామగుండంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు కృషి చేస్తున్నానని, ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు అయోధ్య సింగ్, మనాలి రాజ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలో 80లక్షలతో గంగమ్మ గుడి బ్రిడ్జీ నిర్మాణానికి, రూ.80లక్షలతో అసంపూర్తిగా ఉన్న షాదిఖానా నిర్మాణం పనులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, పనులు జరుగుతున్నాయని అన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, ఇది గత 50 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే పదవీని తమ హోదాకు చిహ్నంగా భావించారే తప్పా ప్రజా సంక్షేమాన్ని కాదన్నారు. గత పది సంవత్సరాలలో వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఎమ్మెల్యేగా తాను గెలిచిన రెండు సంవత్సరాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గతంలో వేములవాడ మున్సిపల్‌లో బిఆర్ఎస్‌కు,బిజెపిలకు అవకాశం ఇచ్చారని, అయినప్పటికీ వారు చేసి అభివృద్ధి ఏమీ లేదని, కాంగ్రెస్ పార్టీకి ఈ సారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపుతామన్నారు.

# విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తాం

**-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తానని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భాను నిర్మాణం కోసం ఈనెల 21న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కచే పనులు ప్రారంభించనున్నందున శనివారం కళాశాల మైదానాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈనెల 21 న పలు చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, మరికొన్ని పనులకు శంకుస్థాపనలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ధర్మపురిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఇట్టి సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి డిగ్రీ కళాశాల తోపాటు వివిధ అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేశారని అన్నారు. ఉపముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమాల్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్డీఓ మధుసూదన్,ఎంపీ డి సి ఎల్ ఎస్ సి సుదర్శన్, పంచాయితీ రాజ్ ఈ ఈ లక్ష్మణ్‌రావ్, పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ సంపత్ రావ్, తహశీల్దార్ శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ పద్ధతిలో వార్డుల రిజర్వేషన్ ఖరారు

**-కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, కరీంనగర్ కార్పొరేషన్ కు మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందన్నారు.ప్రతి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చొప్పదండి హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో, కరీంనగర్ కార్పొరేషన్ లో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫోల్ దేశాయ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మాఘ మాస జాతరలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**– ఆలయ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఈఓ**

వేములవాడ, ప్రభాతవార్త:

మాఘ మాస జాతరలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈఓ రమాదేవి సూచించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం దత్తత దేవాలయమైన మామిడిపల్లి శ్రీ సీతారాముల స్వామివారి దేవస్థానంలో రేపు జరుగనున్న మాఘ అమావాస్య జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం, రాబోయే మహా శివరాత్రి పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకొని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

# పెద్ద నగరాలకు ధీటుగా రామగుండంను తీర్చిదిద్దాలన్నదే ధ్యేయం

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

రూ.30లక్షలతో నిర్మించిన డెయిలీ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:**



ఉత్తర తెలంగాణలో పెద్ద నగర్కాలైన వరంగల్, కరీంనగర్ వంటి పట్టణాలకు ధీటుగా రామగుండం నగరాన్ని తీర్చి దిద్దాలన్నదే తన ధ్యేయమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. విమర్శలకు అభివృద్ధితోనే సమాధానం చెప్తామని అన్నారు. రూ.30 లక్షలతో నిర్మించిన డెయిలీ మార్కెట్‌ను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటి పాలకుల నిరక్ష్యానికి గురై ప్రాభవం కోల్పోతున్న ఈ ప్రాంతానికి పునర్ వైభవం తీసుకురావాలనే సంకల్పంతో పట్టు వదలకుండా పోరాటం చేసి ఎన్నికయ్యాయని అన్నారు. తనపై విశ్వాసంతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతగా ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి రోజుకు 18 గంటలు పని చేస్తూ నగరాభివృద్ధి కి కృషి చేస్తున్నానని అన్నారు. రామగుండం నగరాన్ని విద్య, వైద్య, పారిశ్రామిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి సహకారంతో వేలాది కోట్ల రూపాయల విలువైన నిధులు, ప్రాజెక్టులు మంజూరవుతున్నాయని అన్నారు. సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్ తదితర పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో స్థానికంగా పలు అభివృద్ధి పనులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సుమారు 16 వేల కోట్ల అంఛనా వ్యయంతో విద్యుత్ ప్రాజెక్టులు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. తద్వారా రామగుండం నగరంలో ఉపాధి, ఉద్యోగావకాశాలు పెరుగుతాయని అన్నారు. సుమారు 150 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. గుండె పోటు వస్తే హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లవల్సిన అవసరం లేకుండా క్యాత్ లాబ్ సదుపాయం రామగుండంలోనే అందుబాటులోకి తీసుకువస్తున్నామని అన్నారు. రూ 230 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ రెండేళ్ల స్వల్ప కాలంలోనే నగరంలో ఇంత మార్పు పస్ఫుటంగా కనిపిస్తుంటే విమర్శలు చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, మాజీ కార్పొరేటర్లు శంకర్ నాయక్, సాగంటి శంకర్, చాట్ల సదానందం, డివిజన్ అధ్యక్షులు మార్కరాజు, అనుము రాములు, మల్లారెడ్డి తిరుపతిరెడ్డి, ఆకుల రాజిరెడ్డి, దేవనపల్లి చక్రపాణి, దశరథం గౌడ్, మెరుగు రాజేష్ ,పూజారి సాయిలు, సారయ్య నాయక్, మోత్కు అవినాష్, పరకాల ప్రశాంత్ గౌడ్, పూజారి రాకేష్, పట్టణ సోషల్ మీడియా మేకల అజయ్, బొల్లం రాజు, ఒరుగంటి సతీష్, సిరికొండ అక్షయ్, తాటిపల్లి దేవయ్య, గరిగంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రికెట్ టోర్నీ

గల్లీ బాయ్స్ జట్టు ఘన విజయం

**రామగిరి, ప్రభాతవార్త:**



సంక్రాంతి పండగ సందర్భంగా రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో నేతాజీ యూత్ ఆధ్వర్యంలో సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. హోరాహోరీగా జరిగిన ఫైనల్స్ మ్యాచ్‌లో నాగేపల్లి హనుమాన్ నగర్‌పై 7వ వార్డు సభ్యుడు కొవ్వూరి శ్రీను నేతృత్వంలోని గల్లీ బాయ్స్ జట్టు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి విజయం సాధించింది. విజేత గల్లి బాయ్స్ టీంకు సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ ట్రోఫీ అందజేశారు. ఆర్గనేజర్స్ హర్షవర్ధన్, పోలు రమేష్, చిట్టంపల్లి అనిల్ కుమార్, కన్నూరి కిరణ్, పిట్టల అనిల్, సింగం చిరంజీవి, నాగేపల్లి గ్రామ యూత్ క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సాయశక్తుల కృషి

సర్పంచ్ పోలుదాసరి వనిత

**రామగిరి, ప్రభాతవార్త:**



గ్రామ అభివృద్ధికి సాయశక్తుల కృషి చేస్తానని జూలపల్లి సర్పంచ్ పూలు దాసరి వనిత సాయికుమార్ అన్నారు. కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం గ్రామ సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది. పారిశుద్ధం, త్రాగునీటి సరఫరా, తదితర గ్రామ అభివృద్ధి అంశాలపై తీర్మానం చేశారు. ఈ గ్రామసభలో ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్, పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్, వార్డు సభ్యులు, గ్రామస్థాయి సిబ్బంది కారోబార్ బర్ల భూమయ్య, ఆశా కార్యకర్తలు, వివోఏలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

## రోడ్డు భద్రత పై విద్యార్థులకు వ్యాచారచన పోటీలు

మహిళలకు ముగ్గుల పోటీలు

**ఓదెల,ప్రభాతవార్త:**



పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో శనివారం ఓదెల మండలంలోని పోత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా విస్తృత రోడ్డు భద్రత పై అవగాహన విద్యార్థులు, మహిళలు, గ్రామస్తుల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంపొందించడమే ప్రధాన లక్ష్యం ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత అంశాలపై అవగాహన కల్పించేందుకు వ్యాస రచన, రైటింగ్ పోటీలు అలాగే మహిళల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు సర్పంచ్, ఎస్సై,ఎంఈఓ బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని పేర్కొన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వడం అత్యంత ప్రమాదకరమని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని హెచ్చరించారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ ప్రయాణికులు సీట్‌బెల్ట్ వినియోగించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే ప్రతి ఒక్కరూ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడం సాధ్యమవుతుందని అన్నారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు అందరికీ అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ. వై రమేష్, సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య,ఉప సర్పంచ్ రెడ్డి రజినీకాంత్, ఏఎస్ఐలు,వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది,విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

## మంథని మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**ర్మామగిరి, ప్రభాతవార్త:**



రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన సిలివేరి లస్మయ్య ఇటీవల మృతి చెందగా శనివారం వారి కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాల నేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## రామగుండం ఎమ్మెల్యేకు ఐపీఎఫ్ సన్మానం

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**



రామగుండం ఎమ్మెల్యేకు ఐపీఎఫ్ ప్రతినిధులు శనివారం ఘనంగా సన్మానం చేశారు. మహిపాల్ రెడ్డి, డిలైట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి గౌరవించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.అనంతరం, ప్రభుత్వం మంజూరు చేసిన మైనారిటీ ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోకె. దాసు, జె. ప్రహర్షి ,ఈ. థామస్ ,ఏ. రవి వర్మ ,పి. ప్రసన్న కుమార్ ,కాంగ్రెస్ నాయకులు ఉదయరాజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## రోడ్లపై కేజీ వీల్స్ నడిపితే జైలుకే

జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ హెచ్చరిక

**జూలపల్లి,ప్రభాతవార్త:**

రోడ్లను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని,నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై కేజీ వీల్స్ తో ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ హెచ్చరించారు.గత రెండు రోజులుగా మండలంలోని వివిధ గ్రామాల్లో నిబంధనలు ఉల్లంఘించిన మూడు కేజీ వీల్స్ ట్రాక్టర్లను పట్టుకుని,స్థానిక తహసీల్దార్ ద్వారా వారిపై చర్యలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు.రోడ్ల విధ్వంసం ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసి గ్రామాల మధ్య బీటీ రోడ్లను నిర్మిస్తోంది.ఈ రోడ్లు కనీసం 20 ఏళ్ల పాటు మన్నికగా ఉండేలా వేయడం జరుగుతుంది.కానీ కొందరు రైతులు,ట్రాక్టర్ యజమానులు వ్యవసాయ పనుల నిమిత్తం కేజీ వీల్స్ అమర్చిన ట్రాక్టర్లను నేరుగా రోడ్లపై నడపడం వల్ల రోడ్లు పూర్తిగా ధ్వంసమవుతున్నాయి అని తెలిపారు.ప్రజాధనం వృధా ఇలా రోడ్లు పాడవ్వడం వల్ల ప్రజల సొమ్ము వృధా కావడమే కాకుండా, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది అని అన్నారు.ముందస్తు జాగ్రత్తలు వ్యవసాయ పనుల కోసం కేజీ వీల్స్ వాడుతున్నప్పుడు,వాటిని రోడ్లపైకి తెచ్చే క్రమంలో తప్పనిసరిగా ఐరన్ పట్టీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.క్రిమినల్ కేసులు ఇకపై ఎవరైనా నిబంధనలు అతిక్రమించి రోడ్లను పాడు చేస్తే, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు.ప్రజలు,రైతులు పోలీసులకు సహకరించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.

## సమ్మక్క జాతర ఏర్పాట్లు పూర్తి చేయాలి

**తహసీల్దార్.ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండలం లోని కొలనూరు గ్రామం లో జనవరి 28 నుండి జనవరి 30 వరకు జరుగ నున్న సమ్మక్క సారాలమ్మ జాతర ఉత్సవాల ఏర్పాట్ల పై అధికారులతో తహసీల్దార్ దీరజ్ కుమార్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా శనివారం ఓదెల తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో దేవాదయ శాఖ, జాతర కమిటీ ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లను పగడ్బందీగా ఏర్పాటు చేయాలని జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యార్థం కోసం త్రాగునీరు పరిశుభ్రత రహదారి వ్యక్తిగత మరుగుదొడ్లు పార్కింగ్ నిరంతర విద్యుత్ సౌకర్యం వైద్య బృందం పోలీస్ భద్రత తో పాటు వచ్చిపోయే భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయాలని అలాగే జాతరలో ఎలాంటి అవాంఛన్య సంఘటనలు కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జాతర కొనసాగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు ఈ సమావేశంలో ఎంపీడీవో అనిల్ రెడ్డి, ఓదెల మల్లికార్జున స్వామి ఈవో బి సదయ్య, పోత్కా పల్లి ఎస్సై దీకొండ రమేష్, కొలనురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ సంజనేష్ విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ రాజన్న, కొలనూరు శ్రీనివాస్, హరిపురం జిపి కార్యదర్శి భాస్కర్, మడక జిపి కార్యదర్శి జ్యోతి లతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మంపల్లి సమ్మక్క సారలమ్మ జాతరకు నిధులు మంజూరు

హర్షం వ్యక్తం చేసిన ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి సందరెల్లి గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ, వేల్పమ్మ జాతరకు మంత్రి శ్రీధర్‌బాబు 4లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించారు. శానిటేషన్, డ్రికింగ్ వాటర్, కరెంట్ లైన్ ఏర్పాట్ల కోసం 4లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లకు నిధులు మంజూరు చేయాలని కోరగా, మంత్రి స్పందించి నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందంకు, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీకి ఖమ్మంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో ఇటీవల మరణించిన సీపల్లి మొగిలయ్య చారి, బందారపు సారక్క కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, బిఆర్ఎస్ నాయకులు నాంసాని సమ్మయ్య, రాజు తదితరులున్నారు.

## మూడపల్లి లో అరైవ్ అలైవ్

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో రైతు వేదికలో శుక్రవారం అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు యాంటీ డ్రంక్ అండ్ డ్రైవ్, హాట్‌స్పాట్స్ తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బండి ప్రదీప్ కుమార్, గ్రామ మాజీ సర్పంచ్ చిలుక అంజిబాబు పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చందుర్తి మండలానికి చేరిన సీఎం కప్ క్రీడా టార్చ్ ర్యాలీ

చందుర్తి ప్రభాతవార్త




గ్రామీణ ప్రాంత యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సీఎం కప్ 2026 "క్రీడా పోటీలకు సంబంధించిర్యాలీ చందుర్తి మండలానికి శుక్రవారం సాయంత్రం చేరడంతో అధికారులు, స్థానిక సర్పంచ్ పులి సత్యం, ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి పాల్గొని స్వాగతం పలికారు.

## ఓట్ల కోసం కులసంఘాలను వాడుకుంటున్న మంత్రి

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త;



ఎన్నికలు వస్తేనే అభివృద్ధి పనులు గుర్తుకు వచ్చి ఓట్ల కోసం కుల సంఘాలను మంత్రి శ్రీధర్ బాబు ప్రజలను మోసం చేస్తున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం మంథని పట్టణంలోని రాజగృహలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత అక్టోబర్ మాసంలో కుల సంఘాలకు భవనాలు మంజూరు చేసినట్టు ప్రకటనలు వచ్చిన మంత్రి వాటికి జనవరి 12న శంకుస్థాపనలు చేశారని అన్నారు. అయితే మంథని పట్టణంలోని పోచమ్మ గుడి వద్ద మేర, పూసల, స్వర్ణకార, కుమ్మరి, నాయిబ్రాహ్మణ కుల సంఘాలకు ఒకే చోట భవన నిర్మాణాల కోసం శిలాఫలకాలు వేసి శంఖుస్థాపన చేశారని, అయితే ఆ ప్రాంతమంతా వాగు ఒడ్డున ఉందని, ముంపుకు గురయ్యే ప్రాంతంలో కులసంఘ భవనాలు నిర్మించడం ఏంటని ప్రశ్నించారు. అంటే వాగు ఒడ్డున ఉన్న కులసంఘా భవనాలన్నీ వాగులో కొట్టుకుపోవాలన్నదే ఆయన ఆలోచననా అని ప్రశ్నించారు. అంతేకాకుండా ఈ కులసంఘ భవనాలు గ్రామస్థాయిలోనా లేక మండల స్థాయిలోనా నియోజకవర్గ స్థాయిలోనా అనేది ఏదీ చెప్పడం లేదని, స్పష్టత లేకుండా కుల సంఘాలకు శిలా ఫలకాలు వేసి ఆ సంఘాల్లో లొల్లి పెట్టించడమే కాంగ్రెస్ పార్టీ ఆలోచన అని ఆయన అన్నారు. రెండేళ్ల కాలంలో కులసంఘ భవనాలు ఎందుకు గుర్తుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. కేవలం ఓట్లు మాత్రమే కావాలని, ప్రజలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని తేలిందన్నారు. అంతేకాకుండా బీద కులాలన్నింటిని ఊరి బయటపడేసి వాళ్లకు కావాల్సిన కుల సంఘాలకు మాత్రం మంథనిలో చోటు ఇచ్చారని, అంటే ఇక్కడ కులవివక్ష చూపినట్లే కదా అని అన్నారు. కాపు కుల సంఘానికి కూచిరాజ్‌పల్లి వద్ద కేటాయింపు చేశారని ఆయన వివరించారు. కులాలు లేవని అంటూనే వివక్ష చూపిస్తున్నాడని ఆయన అన్నారు. సమాజం మేల్కొనే వరకు ప్రజలను అప్రమత్తం చేయడంలో అలసత్వం వహించకుండా నా పాత్రను పోషిస్తానని ఆయన ఈసందర్భంగా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి క్రీడా సంబరాలు

క్రీడాకారులకు బహుమతులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో సర్పంచ్ బాలాజీ పాలకవర్గం ఆధ్వర్యంలో క్రికెట్, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. మూడు రోజుల పాటు సాగిన ఈ పోటీలు యువకులు క్రీడాకారులు పాల్గొని తమ క్రీడా స్పూర్తిని చాటుకున్నారు. విజేతలుగా నిలిచిన జట్లకు జ్ఞాపికలతో పాటు నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ.. యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. క్రీడల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, స్పాన్సర్లు రాము, రఘు, హరీష్, సురేష్ క్రీడాకారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో పెసా గ్రామ సభ పార్లమెంట్ తో సమానం

మంగపేట జనవరి 17, ప్రభాతవార్త.

భారత దేశంలో ఉన్న 5వ షెడ్యూల్ రాష్ట్రం లో దళితుల అవసరాల కోసం భారత పార్లమెంట్ ఎంత గొప్పదో అంతే గల గ్రామస్థాయిలో పెసా గ్రామ సభ పార్లమెంట్ తో సమానం అలాంటి సభ పెసా ములుగు జిల్లా మంగపేట మండలం లో దళితుల కోసం పెసా గ్రామ సభ ఏర్పాటు చేసి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు పెట్టుటకు పెసా గ్రామ సభ ద్వారా అనుమతి మా ఆదివాసీ సంఘాల నాయకులు, మా ఆదివాసీ కుల పెద్దలు మా ఆదివాసీ మహిళలు, మా ఆదివాసీ విద్యార్థులు అందరి ఒప్పందంతో దళితులకు దళితులు అడిగినదానికి మా ఆదివాసీలు మా కోరిక మేరకు పెసా తీర్మానం ఇవ్వడం జరిగింది. వారికీ మా దళితుల పక్షాన హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతున్నాము. ఈ కార్యక్రమం దళిత నాయకులు. ఈ సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో పరికి శ్రీనివాస్, ఆదినారాయణ మరియు దళిత నాయకులు పాల్గొన్నారు.

## అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జాతీయ రహదారి భద్రత మాసోత్సవాన్ని సందర్భంగా బసంత్‌నగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్మికులు, లారీ డ్రైవర్ల కోసం శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ సహకారంతో అల్ట్రాటెక్ ట్రక్ యార్డ్ లారీ ట్రాన్స్‌పోర్ట్ ప్రాంగణంలో ఈ శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని అల్ట్రాటెక్ లాజిస్టిక్ జనరల్ మేనేజర్ మధుకర్ సంగా ప్రారంభించారు. ఫార్చ్యూన్ మెడ్ కేర్ ఆసుపత్రి, శరత్ మాక్స్ విజన్ కరీంనగర్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో కార్మికులు, డ్రైవర్లకు గుండె వ్యాధుల నిర్ధారణతో పాటు కంటి పరీక్షలు చేపట్టారు. శిబిరానికి హాజరైన వారికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఈసీజీ, 2డి ఎకో, సమగ్ర కంటి పరీక్షలు చేశారు. చికిత్స అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ లాజిస్టిక్స్ సయ్యద్ మునీర్ జానీ, శాంతనో జాంబరే, ఆసుపత్రి సీఈవో శంకర్‌ప్రసాద్ రెడ్డి, క్యాంప్ ఇన్‌చార్జ్ గజవెల్లి గణేష్, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పోరుకు సిద్ధం

ఖరారైన మున్సిపల్ రిజర్వేషన్లు

ప్రధాన పార్టీలలో మొదలైన అలజడి

ప్రధాన పార్టీలలో మూడు నుండి నలుగురు అభ్యర్థులు పోటీ

గెలుపు గుర్రాలకై అన్వేషణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న మున్సిపల్ ఎన్నికలు రిజర్వేషన్లు ఖరారు కావడంతో పోటీ చేసే అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఐదు సంవత్సరాలు కాలం గడిచిపోయి 2026 జనవరికి 26 కు సంవత్సరం కాలం గడిచిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధం కావడంతోపాటు రిజర్వేషన్లు ఖరారు అయిన సంగతి తెలిసింది. ఈనెల 23న లేదా ఫిబ్రవరి 3న రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల షెడ్యూలు విడుదల చేయనుంది. కాకా జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. అందులో జగిత్యాల మెట్పల్లి కోరుట్ల రాయికల్ ధర్మపురి ఉన్నాయి. ఐదు మున్సిపాలిటీలు కలిపి 136 వార్డులు ఉన్నాయి. అందులో జగిత్యాల మున్సిపాలిటీలో 50 వార్డులు కోరుట్ల మున్సిపాలిటీలో 35 వార్డులు మెట్పల్లి మున్సిపాలిటీలో 26 వార్డులు ధర్మపురి మున్సిపాలిటీలో 15 వార్డులు రాయికల్ మున్సిపాలిటీలో 12 వార్డులు ఉన్నాయి. కాగా ప్రభుత్వం ఆయా మున్సిపాలిటీ కు చైర్మన్లు రిజర్వేషన్లు కాగా జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకు కేటాయించారు అలాగే కోరుట్ల మున్సిపల్ చైర్మన్ గా ఓసీ మహిళ మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ గా ఓసి రాయికల్ మున్సిపల్ చైర్మన్ గా ఓసి ధర్మపురి మున్సిపల్ చైర్మన్ గా ఓసి మహిళకు రిజర్వేదనలు కేటాయించారుమున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ ఖరారు కావడంతో ప్రధాన పార్టీలలో అలజడి మొదలైంది. కాంగ్రెస్ బిజెపి ప్రధాన పార్టీలలో గెలుపు గుర్రాలపై వార్డుల వారిగా కమిటీలు వేసి గెలుపు గుర్రాలను అన్వేషిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి కౌన్సిలర్గా పోటీ చేయడానికి కొన్ని వార్డులలో అభ్యర్థులే లేకపోవడం గమనార్హం. కౌన్సిలర్లుగా పోటీ చేసే అభ్యర్థులు వార్డుల వారిగా సమీకరణలు చేపట్టడంతోపాటు ఓటర్లను మంచిగా చేసుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకాకుండా మొదట టికెట్లకై ప్రధాని పార్టీల నాయకుల వద్దకు వెళ్లి వేరసారాలు చేస్తున్నట్లు సమాచారం. రిజర్వేషన్ల ఖరారు కావడంతో మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్లుగా పోటీ చేసే అభ్యర్థులు వారికి సంబంధించిన వార్డులలో ఎంత మంది మన వాళ్ళు ఉన్నారు ఎంత మంది బంధువులు ఉన్నారు . అన్వేషణలు చేస్తున్నారు. ఇది ఏమైనా మున్సిపల్ రిజర్వేషన్లు కర్రర్ కావడంతో పోటీ చేసే కౌన్సిల్ అభ్యర్థులు టికెట్ల కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.